జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
NIZAMABAD EDITION
నిజామాబాద్ | గురువారం 17 సెప్టెంబర్ 2026 | సంపుటి : 16 | సంచిక : 230 | పేజీలు : 8 వెల : 1/- | RNI No. TELTEL/2010/35558
శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి
Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967

## అడవి భూముల ఆక్రమణకు పాల్పడితే కఠిన చర్యలు

### వేటగాళ్లు వన్యప్రాణుల వేటకు దూరంగా ఉండాలి

### ఫారెస్ట్ ఆఫీసర్ రవి మోహన్ బట్







## ఇసుక ధరలపై లబ్ధిదారులతో ఆర్డీవో విచారణ

**డోంగ్లి సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి)**



కామారెడ్డి జిల్లా డోంగ్లి మండల కేంద్రంలో బుధవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో ఆర్డీవో విచారణ చేపట్టారు. ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుకను ఏ ధరకు కొనుగోలు చేస్తున్నారని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఇసుక సరఫరా, ధరలు, రవాణా ఖర్చులపై వివరాలు సేకరించారు. లబ్ధిదారుల సమస్యలను తెలుసుకుని, ఇసుక ధరలపై సమగ్రంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. తహశీల్దార్ రంజిత్ కుమార్, ఆర్ఐ సాయిబాబా, జీపీఓ నవిన్ కుమార్ ఉన్నారు.

## గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యత

**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి)**

కామారెడ్డి జిల్లా జిల్లా పంచాయతీ అభివృద్ధి ప్రణాళికతో గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యత కామారెడ్డి కలెక్టరేట్‌లో జిల్లా పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక కమిటీ సమావేశం కామారెడ్డి కలెక్టరేట్‌లో బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధ్యక్షతన జిల్లా పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 2026–27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జిల్లా పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక రూపకల్పన, వివిధ మండలాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, టైడ్ మరియు అన్‌టైడ్ గ్రాంట్ల వినియోగంపై సమగ్రంగా చర్చించారు. టైడ్ గ్రాంట్ల ద్వారా ప్రధానంగా పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, వాటర్ వర్క్స్ సంబంధించిన పనులను చేపట్టే విధంగా ప్రణాళికలు రూపొందించారు. అన్‌టైడ్ గ్రాంట్లను స్థానిక అవసరాలకు అనుగుణంగా శాశ్వత నిర్మాణాలు, మౌలిక సదుపాయాల కల్పన వంటి పనులకు వినియోగించేలా ప్రణాళిక సిద్ధం చేశారు. జిల్లాలో అత్యవసర సదుపాయాలు, మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ జిల్లా పరిషత్, విద్య, వైద్య మరియు ఆరోగ్య శాఖ, గ్రామీణ నీటి సరఫరా శాఖ, అంగన్‌వాడీ, పశుసంవర్ధక శాఖ, ఇంజనీరింగ్ శాఖ, జిల్లా పంచాయతీ శాఖ తదితర విభాగాలకు అవసరమైన నిధుల కేటాయింపుపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ జిల్లా పంచాయతీ అభివృద్ధి ప్రణాళికను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. కేటాయించిన నిధులను నిర్దేశిత ప్రయోజనాల కోసం సమర్థవంతంగా వినియోగిస్తూ, ప్రజలకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరే అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రణాళికలో చేర్చిన అభివృద్ధి కార్యక్రమాలను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో అమలు చేయాలని, పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటిస్తూ నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసేలా



చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ వో. చందర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్. వై. గిరి, డీపీఓ మురళి, డీఈఓ మల్లికార్జున్, వైద్యశాఖ అధికారి వెంకట్, డీడబ్ల్యూఓ ప్రసన్న, పంచాయతీరాజ్ శాఖ అధికారి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు

## ఖరీఫ్ 2026-27 ధాన్యం కొనుగోళ్లకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి



### రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి)**

కామారెడ్డి జిల్లాలో ఖరీఫ్ 2026–27 సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోళ్లకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధ్యక్షతన బుధవారం కలెక్టరేట్‌లో సన్నద్ధత సమావేశం నిర్వహించారు. రానున్న కొనుగోలు సీజన్‌లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో 3,19,361 ఎకరాల్లో 7,10,661 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని అంచనా వేయగా, అందులో - మిగతా 2లో

## ఆదివాసీల 'పెద్దల' పండుగ

### సెప్టెంబర్ 16,17తేదీలలో

### ఆదివాసీల కొత్తల పండుగ–పెద్దల పండుగ

### జి.లక్ష్మీనారాయణ ఆదివాసీ రచయితల వేదిక

### పూణెం సందీప్ తుడుం దెబ్బ నాయకుడు



# ముఖ్యమంత్రి నిర్ణయం హర్షనీయం..

**చెలిమెల నర్సయ్య- కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి**



**ధర్పల్లి ప్రజా జ్యోతి సెప్టెంబర్ 16** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం నాడు జరిగిన అసెంబ్లీ సమావేశాల సందర్భంగా 22ఖ విషయమై గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో కబ్జాకు గురైన వేలాది ఎకరాల భూమిని అర్హులైన పేద ప్రజలకు పంచుతామని అసెంబ్లీలో ప్రకటించడం హర్షణీయమని నిజాంబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి చెలిమెల నర్సయ్య ఒక ప్రకటనలో తెలిపారు ఆయన బుధవారం నాడు మీడియాతో మాట్లాడుతూ అసెంబ్లీలో గత బిఆర్ఎస్ పాలనలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫామ్ హౌస్ లో అక్రమంగా పొందిన 700 ఎకరాలతో సహా తెలంగాణలోని అన్ని జిల్లాల్లో కూడా కేసీఆర్ వారసులు ప్రభుత్వ ఆధీనంలోని అనగా 22 ఏ పరిధిలోని వేలాది ఎకరాల భూములను స్వాధీనం చేసుకొని అర్హులైన వారికి అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు కెసిఆర్ కుటుంబ సభ్యులైన కేటీఆర్ హరీష్ రావు కవిత సంతోష్ రావు తదితరుల పేర్ల మీద ఉన్న వేలాది ఎకరాల అసైన్డ్ భూములను పేద ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం ఎస్సీ ఎస్టీ బడుగు వర్గాల వారికి శుభసూచికమని అన్నారు నిజాంబాద్ జిల్లాలో ముఖ్యంగా నిజాంబాద్ రూరల్ ఆర్మూర్ బాల్కొండ తదితర మండలాల్లో భూ కబ్జాలకు దిగిన నేతలకు మధ్య దళారులకు బ్రోకర్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన దడ పుట్టించిందని అన్నారు దళితుల మధ్య తగాదాలు పెట్టి కొందరు రియల్ ఎస్టేట్ బ్రోకర్లు లబ్ది పొందే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు అర్హులకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోమని ఆయన హెచ్చరించారు అలాంటి వారికి వత్తాసు పలికే అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు

# కాంగ్రెస్ భవన్ లో సంబరాలు



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి) :** జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్ రెండు సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నగేష్ రెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బొబ్బిలి రామకృష్ణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా నగేష్ రెడ్డి, బొబ్బిలి రామకృష్ణలు మాట్లాడుతూ మహేష్ కుమార్ గౌడ్ ఎన్ఎస్ యుఐ నాయకునిగా రాజకీయ ప్రస్థానం మొదలు పెట్టి రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎదిగారంటే ఆది ఆయన కృషికి నిదర్శనమని,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీని సవ్యదిశలో ముందుకు తీసుకుపోతున్నారని అన్నారు. ప్రభుత్వానికి, పార్టీకి మధ్య వారధిలా ఉంటూ కార్యకర్తలు ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్నారని, పార్టీ జరిగే ప్రతి సమస్యను ముందుండి అందరిని సమన్వయ పరుస్తూ ముందుకు వెళ్తున్నారని అన్నారు. పిసిసి అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గాని, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఘన విజయం సాధించే విధంగా కృషి చేశారన్నారు. జిల్లాలో గ్రామ పంచాయతీలలో 70 శాతం కాంగ్రెస్ పార్టీ గెలిచిందని, రాష్ట్రంలో 7 మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 6 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచిందంటే మహేష్ కుమార్ గౌడ్ నిబద్ధతు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో గడుగు గంగాధర్, తాహెర్ బిన్ హాందాన్, మేయర్ ఉమారాణి, రమేష్ రెడ్డి, రామ్ భూపాల్, కవిత రెడ్డి, రామకృష్ణ, కాపుకర్ గణరాజ్, రత్నాకర్, చాట్ల నరేష్, విపుల్ గౌడ్, యాదగిరి, సంతోష్, శ్రీనివాస్, రాజేంద్ర ప్రసాద్, బంటు బలరాం, అంతరెడ్డి రాజారెడ్డి, బొంబోతుల ప్రవీణ్ గౌడ్, ప్రవీణ్ యాదవ్, కరీముద్దీన్, ఎర్రం గంగాధర్, మనోహర్, మీసాల సుధాకర్, రేవతి, మలైకా బేగం, స్వప్న, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# అడవి భూముల ఆక్రమణకు పాల్పడితే కఠిన చర్యలు

ఇందల్వాయి: మండల కేంద్రంలోని బీట్ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోని త్రియంబక్పేట్ అటవీ భూములను కొందరు ఆక్రమిస్తున్నారనే సమాచారం తమ దృష్టికి వచ్చిందని ఫారెస్ట్ ఆఫీసర్ రవి మోహన్ బట్ తెలిపారు. అటవీ భూములు ప్రభుత్వానికి చెందినవని, వాటిని ఎవరూ ఆక్రమించడానికి లేదా అనధికారంగా వినియోగించడానికి ప్రయత్నించవద్దని ఆయన హెచ్చరించారు. అటవీ ప్రాంతాల్లోకి అనుమతి లేకుండా ప్రవేశించి భూములను ఆక్రమించేందుకు ప్రయత్నించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అదేవిధంగా అటవీ జంతువుల సంరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. వేటగాళ్లు అడవి జంతువులపై వేటకు పాల్పడటం, వన్యప్రాణులకు హాని కలిగించడం మానుకోవాలని సూచించారు. వన్యప్రాణుల వేటకు పాల్పడితే సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అటవీ సంపదను, వన్యప్రాణులను కాపాడేందుకు అటవీ శాఖ నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తుందని రవి మోహన్ బట్ తెలిపారు. అటవీ భూముల ఆక్రమణకు లేదా వన్యప్రాణుల వేటకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిసినట్లయితే అటవీ శాఖ అధికారులకు తెలియజేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో. ఎఫ్ ఎస్ ఓ ప్రభాకర్. ఎఫ్ బి ఓ. నాగేష్. వందన పాల్గొన్నారు

# విద్యార్థుల భోజనంపై సర్పంచ్ ఆకస్మిక తనిఖీ



**బీర్కూర్, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి):** బీర్కూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని సర్పంచ్ అరిగే ధర్మతేజ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటశాల పరిశుభ్రత, సరుకుల నాణ్యత, భోజనం రుచిని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. ప్రభుత్వ మెనూ ప్రకారం నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని వంట నిర్వాహకులకు సూచించారు.

# ముప్కాల్‌లో జూనియర్ బాలుర కబడ్డీ సెలక్షన్స్






**ముప్కాల్, ప్రజాజోతి, సెప్టెంబర్ 16** ముప్కాల్ భూదేవ్ ఇండోర స్టేడియంలో బుధవారం జూనియర్ బాలుర కబడ్డీ జిల్లా జట్టు ఎంపిక ప్రక్రియను తెలంగాణ ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్ ప్రారంభించారు. ఆయన వెంట జిల్లా డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి ఉన్నారు.జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె. గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో క్రీడాకారుల ఎంపిక ప్రక్రియ కొనసాగింది. సీనియర్ కబడ్డీ క్రీడాకారులు అనురాధ, అశోక్, గంగాధర్ క్రీడాకారుల ప్రతిభను పరిశీలిస్తూ సెలక్షన్స్‌ను పర్యవేక్షించారు. వివిధ ప్రాంతాల నుంచి హాజరైన క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించారు. పోటీతత్వ వాతావరణంలో నిర్వహించిన ఎంపిక ప్రక్రియలో ప్రతిభ కనబరిచిన 22 మంది క్రీడాకారులను జిల్లా జట్టుకు ఎంపిక చేశారు.ఎంపికైన క్రీడాకారులకు ఈ నెల 19వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ప్రత్యేక శిక్షణ శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శిక్షణ అనంతరం ఈ నెల 23న ఫైనల్ సెలక్షన్స్ నిర్వహించి జిల్లా జట్టును ఖరారు చేయనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం ఎంపికైన జిల్లా జట్టు ఈ నెల 26 నుంచి 29వ తేదీ వరకు వేములవాడలో జరగనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొంటుందని జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. క్రీడాకారులు శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని రాష్ట్రస్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్యం రెడ్డి, ఎలేటి రాములు, జి. గంగారం, మల్లారెడ్డి, ప్రశాంత్, సీనియర్ కబడ్డీ క్రీడాకారులు పీడీ రాజ్‌కుమార్, పీఈటీ సాయిలు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, క్రీడాకారులు, కబడ్డీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కోదండరామ్ ను కలిసిన సహారా బాధితులు



**ధర్పల్లి (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 16** సహారా బాధితులకు డబ్బులు ఇప్పించే విషయమై బుధవారం రోజు ఎమ్మెల్సీ కోదండరామ్ ను కలిసి విజ్ఞాపన పత్రం అందించినట్లు సహారా బాధితుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వడ్ల బాలయ్య ఒక ప్రకటనలో తెలిపారు ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు సహారా బాధితుల సమస్యను శాసనమండలిలో మాట్లాడి బాధితులకు న్యాయం చేసే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు బాలయ్య తెలిపారు దేశవ్యాప్తంగా 13 కోట్ల మంది బాధితులకు మూడు లక్షల కోట్ల రూపాయలు రావాల్సి ఉందని వివరించారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు

# సూర్యోదయ యూత్ ఆధ్వర్యంలో అన్నసత్రం



**ముప్కాల్, ప్రజాజోతి, సెప్టెంబర్ 16** ముప్కాల్ గ్రామంలో సూర్యోదయ యూత్ గణేష్ మండలి 18వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం యూత్ సభ్యుల ఆధ్వర్యంలో గ్రామంలో ఘనంగా అన్నసత్రం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ వినాయక చవితి పర్వదినం సందర్భంగా భక్తులందరూ అధిక సంఖ్యలో విచ్చేసి అన్నసత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.యువత ఐక్యతకు ప్రతీకగా సూర్యోదయ యూత్ సభ్యులు ప్రతి సంవత్సరం సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలతో మమేకమవుతున్నారని స్థానికులు పేర్కొన్నారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా యువత అంతా ఒక్కటై కార్యక్రమాలను నిర్వహించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.అన్నసత్ర కార్యక్రమంలో సూర్యోదయ యూత్ సభ్యులు రాజు, పృథ్వి, అరుణ్, మధు, హరీష్, శరత్, ప్రశాంత్,ఇల్యాస్, నరేష్ గణేష్ మండలి నిర్వాహకులు, భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శబ్ద కాలుష్యం, పబ్లిక్ న్యూసెన్స్‌కు కారణమైన బుల్లెట్ బైక్ సీజ్

ఆకతాయిపై బాల్కొండ పోలీసుల కేసు నమోదు

శబ్ద కాలుష్యానికి కారణమయ్యే సైలెన్సర్లకు ఎలాంటి అనుమతి లేదు

నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయిచైతన్య




**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి) :** బాల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి వేళ బుల్లెట్ ద్విచక్ర వాహనానికి శబ్ద కాలుష్యానికి కారణమయ్యే సైలెన్సర్‌ను అమర్చుకొని, ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా నిర్లక్ష్యంగా వాహనం నడుపుతూ పబ్లిక్ న్యూసెన్స్‌కు కారణమైన వ్యక్తిపై బాల్కొండ పోలీసులు కేసు నమోదు చేశారు. అర్ధరాత్రి సమయంలో అధిక శబ్దంతో బుల్లెట్ బైక్‌ను నడుపుతూ వీధుల్లో తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న విషయాన్ని గుర్తించిన పోలీసులు వెంటనే స్పందించి , సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం పబ్లిక్ న్యూసెన్స్, శబ్ద కాలుష్యానికి కారణమైన బుల్లెట్ ద్విచక్ర వాహనాన్ని ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసి సీజ్ చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ వాహనాలకు అధిక శబ్దాన్ని ఉత్పత్తి చేసే లేదా నిబంధనలకు విరుద్ధంగా మార్చిన సైలెన్సర్లను అమర్చుకోవడానికి ఎలాంటి అనుమతి లేదని స్పష్టం చేశారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో అధిక శబ్దంతో వాహనాలు నడుపుతూ ప్రజలకు ఇబ్బంది కలిగించడం , భయాందోళనలకు గురిచేయడం , పబ్లిక్ న్యూసెన్స్‌కు పాల్పడటం వంటి చర్యలను ఏమాత్రం ఉపేక్షించబోమని హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా సైలెన్సర్లు అమర్చుకున్న వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు ప్రశాంతమైన వాతావరణం కల్పించడం, ముఖ్యంగా రాత్రి వేళల్లో శబ్ద కాలుష్యాన్ని నియంత్రించడం పోలీస్ శాఖ ప్రధాన బాధ్యతల్లో ఒకటని పోలీస్ కమిషనర్ తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ, ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా వాహనాలను నడపకుండా పోలీస్ శాఖకు సహకరించాలని సీపీ సూచించారు.

# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి





**ఇందల్వాయి (ప్రజా జ్యోతి ) సెప్టెంబర్. 16** ఇందల్వాయి మండలం, మేఘ్య నాయక్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని లకావత్ పర్శ నాయక్ అనే వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. పర్శ నాయక్ మృతికి గల కారణాలు ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. స్థానికుల సమాచారం ప్రకారం పర్శ నాయక్‌కు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. కుమారుడి వయస్సు సుమారు 17 సంవత్సరాలు, కుమార్తె వయస్సు సుమారు 15 సంవత్సరాలు ఉంటుందని తండావాసులు తెలిపారు. పర్శ నాయక్ దంపతుల మధ్య కొంతకాలంగా కుటుంబపరమైన విభేదాలు ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. కొన్ని రోజుల క్రితం భార్యతో గొడవ జరగడంతో ఆమె తన తల్లి వద్దకు వెళ్లి ఉంటున్నట్లు సమాచారం. భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరిగేవని స్థానికులు పేర్కొంటున్నారు. అయితే పర్శ నాయక్ మృతి వెనుక అసలు కారణం ఏమిటన్నది అధికారికంగా నిర్ధారణ కావాల్సి ఉంది. ఘటనపై పోలీసులు విచారణ చేపట్టి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించిన అనంతరం అందే నివేదిక ఆధారంగా మరణానికి గల కారణాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు అధికారికంగా వెల్లడించే వివరాలు, పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాత మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# గన్నారం చెరువులో గల్లంతైన కట్రోత్ మంగ్య మృతదేహం లభ్యం



**ఇందల్వాయి,( ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 16:** ఇందల్వాయి మండల కేంద్రంలోని మేఘన తండ గ్రామపంచాయతీ పరిధికి చెందిన కట్రోత్ మంగ్య (58) గన్నారం చెరువులో గల్లంతైన ఘటనలో విషాదం చోటుచేసుకుంది. పశువులను కాచేందుకు వెళ్లిన మంగ్య చెరువులో గల్లంతైన విషయం తెలిసిందే. ఈ ఘటనపై 'మన పత్రిక'లో నిన్న వార్త ప్రచురితమైంది. గల్లంతైన మంగ్య మృతదేహం బుధవారం సాయంత్రం సుమారు 4.30 గంటల ప్రాంతంలో చెరువులో లభ్యమైనట్లు ఇందల్వాయి ఎస్సై సుమలత తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని వెలికితీసినట్లు తెలిపారు. మంగ్య తన కుమారుడితో కలిసి గన్నారం.గ్రామంలో పశువులను కాచుకుంటూ జీవనోపాధి సాగించేవాడు. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న మంగ్య మృతితో ఆయన కుమారుడు ఆధారం కోల్పోయాడని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగ్య కుటుంబం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నందున ప్రభుత్వం స్పందించి బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని గన్నారం గ్రామస్తులు, స్థానికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# ఆపదలో ఆపన్నహస్తం.. రక్తదానంతో ప్రాణరక్షణ

**రుక్మిణి గౌడ్ ఆపరేషన్‌కు బి పాజిటివ్ రక్తం అందించిన దాతలు**

**వెంటనే స్పందించిన సీతలే రమేష్.. సేవాభావానికి అభినందనలు**



**బీర్కూర్, ప్రజాజ్యోతి సెప్టెంబర్ 16:** ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచి రక్తదానం చేయడం ద్వారా పలువురు మానవత్వాన్ని చాటారు. కోటగిరి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన రుక్మిణి గౌడ్‌కు హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని బసవతారకం ఆసుపత్రిలో ఆపరేషన్ కోసం అత్యవసరంగా బి పాజిటివ్ రక్తం అవసరమైంది. ఈ విషయం కుటుంబ సభ్యుల ద్వారా సీతలే రమేష్ దృష్టికి వెళ్లగానే ఆయన వెంటనే స్పందించారు. రక్తం అవసరమని తెలిసిన వెంటనే బీర్కూర్ మండలం చించోలి గ్రామానికి చెందిన వెంకటేష్ శర్మ, పోతంగల్ మండలం హంగర్గ గ్రామానికి చెందిన రాకేష్ పటేల్‌ను సంప్రదించి హైదరాబాద్‌కు పంపించారు. ఇద్దరు రక్తదాతలు బసవతారకం ఆసుపత్రికి చేరుకుని అవసరమైన బి పాజిటివ్ రక్తాన్ని దానం చేశారు. ఆపరేషన్ సమయంలో అత్యవసరంగా రక్తం అవసరమైన వేళ స్పందించి సహాయం అందించడం ద్వారా వారు మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. అత్యవసర సమయంలో వెంటనే స్పందించి రక్తదాతలను సమకూర్చిన సీతలే రమేష్, రక్తదానం చేసిన వెంకటేష్ శర్మ, రాకేష్ పటేల్‌లకు రుక్మిణి గౌడ్ కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేయడం ద్వారా ప్రాణరక్షణలో భాగస్వాములు కావడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

# రైతులకు మెరుగైన మార్కెట్ సదుపాయాలు కల్పించాలి



**డోంగ్లీ సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి)** జుక్కల్ నియోజకవర్గం అత్యంతవెనుకబడిన ప్రాంతమని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చే వరకు జుక్కల్ ప్రజల గోసను ఏ ప్రభుత్వం పట్టించుకోలేదని ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు అసెంబ్లీలో ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం అసెంబ్లీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో లక్షా 30 వేల హెక్టార్ల సామర్థ్యం గల నిజాంసాగర్ ప్రాజెక్టు ఉన్నప్పటికీ కేవలం 2,500 నుంచి 3,000 ఎకరాలకు మాత్రమే నీరు అందుతోందన్నారు. నీళ్లు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. తన నియోజకవర్గ రైతులు రెక్కల కష్టాన్ని నమ్ముకుని బతికేవారని, వరి, జొన్న, ఇతర ధాన్యాలతో పాటు బొప్పాయి, ఆయిల్ ఫామ్ సహా ఉద్యానవన పంటలను పెద్ద ఎత్తున సాగు చేస్తున్నారని తెలిపారు. కష్టపడే తత్వం ఉన్నప్పటికీ సరైన మార్కెట్, నిల్వ సదుపాయాలు లేక నష్టపోతున్నారన్నారు. జుక్కల్ వెనుకబడిన ప్రాంతమైనప్పటికీ హైదరాబాద్ మార్కెట్ కు కేవలం రెండు గంటల్లో చేరుకోవచ్చని, అందుకే ఇక్కడ అత్యాధునిక కోల్డ్ స్టోరేజ్ యూనిట్లు, గ్రేడింగ్ �And ప్యాకింగ్ కేంద్రాలు, మెరుగైన మార్కెట్ సదుపాయాలు కల్పిస్తే రైతులకు మేలు జరుగుతుందన్నారు. అలాగే నియోజకవర్గానికి జీవనాడి అయిన లెండి ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని, ఇందుకోసం సంబంధిత మంత్రి ప్రత్యేక చొరవ తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే కాంతారావు కోరారు.

# డిజిటల్ క్రాప్ సర్వే పరిశీలన

-- ఏవో భాను శ్రీ, ఏఈఓ బబిత



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 16 ప్రజా (జ్యోతి జ్యోతి)** కన్నాపూర్ గ్రామంలో క్షేత్ర స్థాయిలో సర్వేయర్లు నిర్వహిస్తున్న డిజిటల్ క్రాప్ సర్వే ప్రక్రియను ఏవో భానుశ్రీ పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వేయర్లకు మరియు రైతులకు పలు కీలక సూచనలు చేయడం జరిగింది. సర్వేయర్లకు సూచనలు సర్వే నంబర్ల వారీగా పంట వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా అత్యంత కచ్చితంగా నమోదు చేయాలి. సర్వేయర్లు నమోదు చేసే ఈ వివరాలనే భవిష్యత్తులో ప్రభుత్వ పథకాలకు ప్రామాణికంగా తీసుకుంటారు కాబట్టి, ఎక్కడా తప్పులు జరగకుండా జాగ్రత్తగా సర్వే నిర్వహించాలి.

**రైతులకు సూచనలు..!**

డిజిటల్ క్రాప్ బుకింగ్ ఆన్‌లైన్‌లో నిర్వహించడానికి రెవెన్యూ గ్రామానికి ఒక సర్వేయర్‌ను ప్రత్యేకంగా నియమించడం జరిగింది. రైతులు తమ గ్రామ సర్వేయర్‌కు అందుబాటులో ఉండి, తమ సర్వే నంబర్ల వారీగా సాగు చేస్తున్న పంట వివరాలను మరియు పంట రకాన్ని సరిగ్గా నమోదు చేసుకోవాలని సూచడమైనది. ఇట్టి కార్యక్రమంలో ఏఈఓ బబిత,సర్వేయర్ కేంగర్ల శ్రీనివాస్ , రైతులు పాల్గొన్నారు.

# లోధా-లోధి సామాజిక వర్గంపై బీసీ కమిషన్ విచారణ



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి)** పిట్లం16 న జరిగిన కమిషనర్,బీసీ సంక్షేమ శాఖ, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు తెలంగాణ బీసీ కమిషన్ గౌరవ ఛైర్మన్ జి. నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తురుమలగిరి సురేందర్, డా. బాలలక్ష్మి రంగు పిట్లం మండలాన్ని సందర్శించి లోధా–లోధి సామాజిక వర్గానికి సంబంధించిన అంశాలపై విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మరియు సభ్యులు, బీసీ సంక్షేమ శాఖ అదనపు కార్యదర్శి, బీసీ కమిషన్ డిప్యూటీ డైరెక్టర్‌తో కలిసి ఉదయం సుమారు 11:00 గంటలకు పిట్లం చేరుకున్నారు. అనంతరం పిట్లంలోని సాయి గార్డెన్స్‌లో విచారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుమారు 350 మంది లోధా–లోధి సామాజిక వర్గ సభ్యులు హాజరై తమ సమస్యలు, అభ్యర్థనలు మరియు వివిధ అంశాలను బీసీ కమిషన్ ఛైర్మన్, సభ్యుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మరియు సభ్యులు లోధా/లోధి సామాజిక వర్గ సభ్యులతో పాటు ఇతర సామాజిక వర్గాల సభ్యులతో కూడా మాట్లాడి, కమిషన్‌కు సమర్పించిన వినతులు మరియు సంబంధిత అంశాల పై వివరాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, పీఏసీఎస్ చైర్మన్,పిట్లం సర్పంచ్, బాన్సువాడ ఆర్డీవో, పిట్లం తహసీల్దార్,పిట్లం ఎంపీఓ,బీసీ నాయకులు,డీబీసీడీఓ, మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. లోధా/లోధి సామాజిక వర్గానికి సంబంధించిన అంశాల పై నిర్వహించిన విచారణ కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది.

# వార్తలాప్' మీడియా వర్క్‌షాప్ ప్రభుత్వ పథకాలపై అవగాహన

-- మీడియా కీలక పాత్ర ఆశిష్ సాంగ్వాన్




**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి)** నషా ముక్త్ భారత్ అభియాన్, సైబర్ సెక్యూరిటీపై వార్తలాప్ మీడియా పి ఐ జి ద్వారా వర్క్‌షాప్ జరిగింది. ప్రభుత్వం అమలు చేస్తున్న ముఖ్యమైన కార్యక్రమాలు, ముఖ్యంగా సామాజిక సంక్షేమం, ప్రజా భద్రతకు సంబంధించిన అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఓ మేజిస్ట్రేట్ ఆశిష్ సాంగ్వాన్, ఐఏఎస్ అన్నారు. కామారెడ్డిలో నిర్వహించిన 'వార్తలాప్' మీడియా వర్క్‌షాప్ ను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ కార్యక్రమాల సమాచారం, అవగాహనా సందేశాలను విస్తృత ప్రజానీకానికి చేరవేయడంలో సమర్థవంతమైన కమ్యూనికేషన్, మీడియా ఔట్‌రీచ్ ఎంతో ముఖ్యమని అన్నారు. ఈ వర్క్‌షాప్‌లో 'నషా ముక్త్ భారత్ అభియాన్', 'సైబర్ సెక్యూరిటీ' అనే రెండు ముఖ్యమైన అంశాలపై చర్చలు జరిగాయి. నషా ముక్త్ భారత్ అభియాన్ పై ఈగల్ ఫోర్స్ డీఎస్పీ సోమనాథం మాట్లాడుతూ, మాదకద్రవ్యాల దుర్వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని వివరించారు. మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పేర్కొన్నారు. యువత, కుటుంబాలు, సమాజంలోని వివిధ వర్గాలకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించడంలో మీడియా కీలక పాత్ర పోషించగలదని ఎక్సైజ్ సూపరింటెండెంట్ ముకుంద్ రెడ్డి అన్నారు. రెండవ అంశమైన సైబర్ సెక్యూరిటీపై సీ–డాక్ సీనియర్ సైంటిస్ట్ శ్రీ జగదీష్ బాబు మాట్లాడుతూ, సైబర్ ముప్పులు, ఆన్‌లైన్ భద్రత, బాధ్యతా యుతమైన డిజిటల్ వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరాన్ని వివరించారు. సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండటంతో పాటు, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగించేటప్పుడు సురక్షితమైన పద్ధతులను పాటించాలని సూచించారు. ప్రారంభోపన్యాసంలో పీఐబీ జాయింట్ డైరెక్టర్ డా. మనస్ కృష్ణకాంత్ మాట్లాడుతూ, టియర్–2, టియర్–3 నగరాల్లోని ప్రజలకు చేరువ కావడం, ముఖ్యమైన అంశాలపై ప్రజలను మీడియా ద్వారా చైతన్యపరచడం లక్ష్యంగా సమాచార ఓ ప్రసార మంత్రిత్వ శాఖ ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, పీఐబీ మీడియా ఓ కమ్యూనికేషన్ ఆఫీసర్ శివచరణ్ రెడ్డి పాల్గొన్నారు.'వార్తలాప్' మీడియా వర్క్‌షాప్ లో మీడియా ప్రతినిధులు, సంబంధిత వర్గాలు పాల్గొని ప్రజా ప్రయోజనానికి సంబంధించిన కీలక అంశాలపై చర్చించారు. ప్రభుత్వ కార్యక్రమాలు, అవగాహనా సందేశాలను సమర్థవంతంగా ప్రజలకు చేరవేసే అంశాలపై కూడా చర్చ జరిగింది.

# వినాయక మండపాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్





**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ కామారెడ్డి వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సందర్శించారు. ఈ సందర్భంగా వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యం సమర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వినాయక చవితి వేడుకలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని సూచించారు. ఉత్సవాల సందర్భంగా ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా పోలీసు అధికారులు చేపడుతున్న చర్యలను ఆయన అభినందించారు. ప్రజలు పోలీసు శాఖకు సహకరిస్తూ పండుగను ఆనందోత్సాహాలతో, ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, ట్రాఫిక్ పోలీసు అధికారులు, సిబ్బంది, ఇతర పోలీసు అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

**గణేష్ నిమజ్జనం రూట్ మ్యాప్‌ను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ**

గణేష్ నిమజ్జనం సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిమజ్జనం కోసం రూపొందించిన రూట్ మ్యాప్‌ను ప్రత్యేక బస్సులో ప్రయాణిస్తూ పరిశీలించారు. నిమజ్జనం సందర్భంగా గణేష్ విగ్రహాల ఊరేగింపుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చేపట్టాల్సిన చర్యలు, ట్రాఫిక్ మళ్లింపులు, భద్రతా ఏర్పాట్లపై అధికారులు సమీక్షించారు. ప్రధాన మార్గాల్లో భక్తులు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గణేష్ నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, సజావుగా జరిగేలా పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్, ఎస్పీ సూచించారు. నిమజ్జనం సందర్భంగా ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలను పటిష్టంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ తదితర శాఖల అధికారులకు సహకరించి గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర కోరారు ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్ వై గిరి,మున్సిపల్ చైర్మన్ ఇప్ప ఉమారాణి, మున్సిపల్ కమిషనర్ పర్వతాలు,తహసిల్దార్ హిమబిందు,సీఐ నరహరి,తదితర అధికారులు పాల్గొన్నారు.

# చేయూత పెన్షన్ దరఖాస్తుల వెరిఫికేషన్‌కు సహకరించాలి

**ప్రజాజ్యోతి,ఏర్గట్ల** చేయూత పెన్షన్‌కు సంబంధించి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ రేపటి నుంచి ప్రారంభం కానుంది. గెజిటెడ్ అధికారుల ఆధ్వర్యంలో దరఖాస్తుదారుల ధ్రువపత్రాల వెరిఫికేషన్ నిర్వహించనున్నట్లు ఏర్గట్ల ఎంపీడీవో వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా చేయూత పెన్షన్‌కు దరఖాస్తు చేసుకున్న వారందరూ తమ అసలు ధ్రువపత్రాలతో అందుబాటులో ఉండాలని సూచించారు. వెరిఫికేషన్ కోసం వచ్చే అధికారులకు అవసరమైన పత్రాలను చూపించి, పరిశీలన ప్రక్రియ సజావుగా జరిగేలా సహకరించాలని కోరారు. దరఖాస్తుదారులకు సమాచారం అందేలా ఈ విషయాన్ని తెలియపరచాలని పత్రికా ప్రకటనలలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు కోరారు.

# 1.వార్డు కౌన్సిలర్ లక్ష్మీ రామ్మూర్తి చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ ఒకటో వార్డు చెందిన భూమయ్యకు అందజేత...



**ప్రజా జ్యోతి. బోధ?న్ సెప్టెంబర్ 16 :** బోధన్ పట్టణంలోని ఒకటో వార్డుకు చెందిన భూమయ్య కుటుంబం ఆపదలో ఉన్న విషయాన్ని గుర్తించి ఆదుకోవడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి? పథకం కీలక పాత్ర పోషిస్తోందని 1వ వార్డు కౌన్సిలర్ లక్ష్మి రామ్మూర్తి పేర్కొన్నారు. బోధన్ పట్టణంలోని ఆచన్ పల్లి ప్రాంతానికి చెందిన భూమయ్యకు సీఎం రిలీఫ్ ఫండ్ 46000 వేల చే క్కును. ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును బుధవారం అందజేశారు. ?ఈ సందర్భంగా లక్ష్మి రామ్మూర్తి మాట్లాడుతూ.. నిరుపేదల సంక్షేమానికి తమ కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా కట్టుబడి ఉందనడానికి ఈ ఆర్థిక సాయమే నిదర్శనమని స్పష్టం చేశారు. బాధితుడికి ఈ నిధులు ఎంతో కొంత ఊరటనిస్తాయని భావిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సాయం దక్కేలా చూస్తామన్నారు. ఈ చెక్కు పంపిణీ కార్యక్రమంలో నాయకులు రామకృష్ణ, అభిలాష్ చింటూ సాయిలు, సురేందర్ గౌడ్‌తో పాటు పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశ్వకర్మ జయంతి వేడుకల్లో చాలా ఘనంగా విశ్వబ్రాహ్మణులకు ఘన సన్మానం..





**ప్రజా జ్యోతి బోధన్, సెప్టెంబర్ 16:** బోధన్ పట్టణంలోని సరస్వతీనగర్‌లో గల విశ్వకర్మ భవన్‌లో బుధవారం విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని యోగా ధారణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచకుల విశ్వకర్మ సంఘ సభ్యులను ఘనంగా సన్మానించారు. యోగా ధారణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఉదయ్ మహారాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కే. ప్రభాకర్ చారి, స్వర్ణకార సంఘం అధ్యక్షుడు హనుమాన్లు చారితో పాటు హరికాంత్, బాలాజీ చారి, అశోక్ చారి, సుధాకర్ చారి, రమణాచారి, నారాయణ చారి, రాందాస్ చారి, మైలారం రాజు చారి, సురేందర్ చారి, శంకర్ చారి, ప్రవీణ్ చారి, ఉమాకాంత్ చారి, కే. రాము చారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదయ్ మహారాజ్ మాట్లాడుతూ విశ్వకర్మ సమాజం దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా సమాజ సభ్యులను సత్కరించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. అనంతరం పలువురు విశ్వకర్మ సంఘ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# బోధన్ లయన్స్ మాజీ డిస్టిక్ గవర్నర్ బసవేశ్వర రావుకి అంతర్జాతీయ గుర్తింపు. లైన్స్ మిషన్.1.5. రాక్ స్టార్ అవార్డు..



**ప్రజా జ్యోతి బోధన్ సెప్టెంబర్ 16...** లైన్స్ ఇంటర్నేషనల్ నిర్దేశించిన సభ్యత్వ విస్తరణ లక్ష్యంతో విశేష కృషి చేసినందుకు బోధనకు చెందిన లైన్స్ మల్టిపుల్ కౌన్సిలింగ్ జిఎంటి మాజీ డిస్టిక్ గవర్నర్ పోలవరపు బసవేశ్వర రావుకు అంతర్జాతీయ ప్రెసిడెంట్ గా లయన్స్ మార్క్ ఎస్. చేతుల మీదుగా ప్రతిష్టాత్మక మిషన్.1.5. మిలియన్ మెంబర్షిప్ రాక్స్టార్ అవార్డు ప్రశంస పత్రం లభించాయి మూడు దశాబ్దాలుగా సామాజిక సేవలు అందిస్తున్న ఆయనకు ఈ అంతర్జాతీయ పుష్కారం దక్కడం పట్ల పట్టణ ప్రముఖులు లైన్స్ క్లబ్ సభ్యులు తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు రాక్ స్టార్ అవార్డు బోధన్ లోకల్ లో పుట్టి పెరిగిన లయన్స్ బసవేశ్వర రావుకు దక్కడం ఎంతో సంతోషకరమైన విషయం

# తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర ఈతరం యువతరానికి అవసరమే

-- రెడ్డమైన అరవింద్



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి (** మహత్తరమైన పోరాట చరిత్రను ముందుకు తీసుకువెళ్తాం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం మహోన్నతమైనది. నిజాం పాలనలో జమీందారులు, భూస్వాములు చేసిన దోపిడీ, పీడన, హత్యలు, మహిళలపై జరిగిన లైంగిక దాడులకు వ్యతిరేకంగా భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం సాయుధ పోరాటం సాగింది. తెలంగాణలో గ్రామీణ ప్రాంతాల్లో భూస్వాములు రైతాంగంపై చేసిన అకృత్యాలకు వ్యతిరేకంగా గడీల నుంచి దొరలను, భూస్వాములను తరిమికొట్టిన చరిత్ర ప్రజలది. రైతాంగ పోరాటంలో అన్ని వర్గాల ప్రజలు నిజాం అనుసరించిన దౌర్జన్యాలకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారు.

గ్రామాల్లో ప్రశ్నించే స్వేచ్ఛ లేదు. పగలంతా కష్టపడిన బతుకుపైనే హక్కు లేని రోజులవి. వెట్టి చాకిరీ సంకెళ్లతో మగ్గుతున్న తెలంగాణ పల్లెలు ఒక్కసారిగా తిరగబడ్డాయి. ప్రాణాలు పోతాయని తెలిసినా వెనక్కి తగ్గేది లేదంటూ, “దున్నేవాడికే భూమి” అంటూ నినాదం ఇచ్చారు. సాయుధ పోరాటం 1946 నుంచి ప్రారంభమైన పోరాటం. 1951 వరకు సాగిన రైతాంగ పోరాటంలో కమ్యూనిస్టులు ప్రజలను చైతన్యపరిచి, నిజాం సైన్యానికి, రజాకార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటం సాగించారు. చిట్యాల ఐలమ్మ గారు చేసిన పోరాటం తర్వాత, భూస్వాముల దాడిలో నేలకొరిగిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య. ఆయన అమరత్వం తర్వాత ఈ పోరాటం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంగా మరింత రూపాన్ని సంతరించుకుంది. మన భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చింది. కానీ ఆనాటి నిజాం పాలనలో ఉన్న తెలంగాణ ప్రజలకు మాత్రం వెంటనే స్వాతంత్ర్యం రాలేదు. 13 నెలల పాటు ప్రజలు పోరాటం చేశారు. దాదాపు పది లక్షల ఎకరాల భూమిని ఆనాటి కమ్యూనిస్టులు పంపిణీ చేశారు. ఈ పోరాటంలో సుమారు 3,000 మంది చనిపోయారు. క్యాంపులు, గ్రామాల్లో పెట్టి పచ్చి బరియలతో చర్మం వచ్చేంతవరకు కొట్టేవారు. చర్మం కింద కారంపొడి చల్లి మరీ కొట్టినారు. ఆంధ్ర మహాసభను 1921లో ఏర్పాటు చేసినారు. రవి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి గారు ఏర్పాట్లలో ముఖ్యులు. దోపిడీ పనులను తగ్గించాలని ప్రజలు డిమాండ్ చేశారు. ఆంధ్ర మహాసభ ముఖ్య ఉద్దేశం మేధావులు మాత్రమే కాదు, ప్రజలు కూడా ప్రశ్నించాలని లక్ష్యంగా పెట్టుకుంది. మారుమూల ప్రాంతాల్లో గ్రంథాలయాలు ఏర్పాటు చేశారు. లైబ్రరీలు, పాఠశాలలు ఏర్పాటు చేశారు. ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో రాత్రి సమయంలో లాంతరు పట్టుకొని ప్రజలకు రాత్రి బడులు చెప్పినారు. మాక్సిమ్ గోర్కీ లాంటి వారి నవలలు కూడా ప్రజలు చదివేలా చేసి చైతన్యవంతులను చేశారు. ఆనాడు 1917లో రష్యాలో విప్లవం వచ్చిన తర్వాత దాని పరిణామాలు తెలంగాణ సాయుధ పోరాటంపై కూడా ప్రభావం చూపాయి. సాయుధ పోరాటంలో పాల్గొన్నవారు హక్కుల కోసం పోరాటంతో పాటు, కమ్యూనిస్టులు నేర్పిన రాత్రి బడుల ద్వారా కొన్ని వందల పాటలు, నాటకాలు వేయడం, సాహిత్యాన్ని కూడా పెంచుకున్నారు. వరి నాట్ల దగ్గర ఆనాడు మహిళలందరూ పాటలు పాడుతూ పనులు చేసేవారు. అలా వాళ్ళ చైతన్యం కావడం జరిగింది. మహిళల్లో చాలా తెగువ కూడా ఉండేది. గ్రామాల్లో శిస్తు వసూలు చేయడం, దానికి వ్యతిరేకంగా పోరాట మార్గాన్ని ఎంచుకున్నారు. అసలు ఎంత తీసుకున్నారు శిస్తు? రాజుగారి దగ్గర జమీందారు ఉండేవాడు. శిస్తుతో ప్రజలు ఇబ్బందులు పడినారు. మాగాణికి రెండు రూపాయలు, బాగత్‌కు రూపాయి 50 పైసలు, మెట్టకు రూపాయి 25 పైసలు ఇలా శిస్తు కట్టడానికి ప్రజల దగ్గర డబ్బు లేక ఇబ్బందులు పడ్డారు. సరిగ్గా వ్యవసాయంలో పంటలు పండక ఇలాంటి పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇలాంటి వాళ్ల సంఘం పెట్టి కూలి కూడా పెంచారు. పోరాటం ఉన్న క్రమంలో వీరా బైరాన్‌పల్లి గ్రామంలో సుమారు 100 మందిని బట్టలు లేకుండా బతుకమ్మ ఆడించి, చిన్నా పెద్దా తేడా లేకుండా చెట్టుకు కట్టేసి చంపివేశారు. ఇది మరొక జలియన్‌వాలాబాగ్‌గా కూడా పిలుస్తారు. పోరాటం జరుగుతున్న సమయంలో సుమారు 3,000 గ్రామాల్లో గ్రామ స్వరాజ్య కమిటీలు వేశారు. ఆ గ్రామాల్లో సమిష్టి వ్యవసాయం చేసుకునేవారు. వ్యవసాయ పనులు గ్రామంలోనే కలిసి చేసుకునేవారు. ఇలాంటి గ్రామాల్లో వివక్షత గాని, అసమానతలు గాని లేవు. కులం లేదు, మతం లేదు. ఆ గ్రామాల్లో కులాంతర, మతాంతర వివాహాలు కూడా గ్రామ స్వరాజ్య కమిటీలు వేసి గ్రామాల్లో జరిగాయి. గ్రామ సభల ద్వారా సమస్యలు పరిష్కరించుకునేవారు. బంతి భోజనాలు చేసినారు ఈ గ్రామాల్లో. 1948 సెప్టెంబర్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆధ్వర్యంలో భారత సైన్యం ‘పోలీస్ యాక్షన్’ చేపట్టడంతో నిజాం పాలన ముగిసి, నిజాం సైన్యం లొంగిపోయింది. హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైంది. అయితే భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం సాగిన రైతాంగ పోరాటం వెంటనే ఆగలేదు. కమ్యూనిస్టుల నాయకత్వంలో ప్రజా ఉద్యమం కొనసాగి, 1951లో సాయుధ పోరాటాన్ని విరమించడంతో ఈ మహత్తర పోరాటం ముగిసింది. ఈ మధ్యకాలంలో సారంపల్లి మల్లారెడ్డి గారి సంతాప సభలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పేదల భూమిని పంపిణీ చేశారని, ఉపాధి హామీ చట్టం తీసుకురావడంలో కూడా ఎర్రజెండా ఉద్యమం పాత్ర ఉందని, పేదవాడికి న్యాయం జరుగుతుందంటే అది ఎర్రజెండా ద్వారానే అని కూడా అన్నారు. మొన్నటి వరకు జేఎన్‌జీ ఉద్యమం, నీట్ పరీక్ష నిర్వహణ వల్ల అనేకమంది ఇబ్బందులు పడితే, జంతర్ మంతర్ వద్ద వామపక్ష పార్టీలు శాంతియుతంగా నిరాహార దీక్ష చేసి నిరసన తెలిపాయి. దేశవ్యాప్తంగా రైతులు, మేధావులు అందరూ కలిసి కేంద్ర విద్యాశాఖ మంత్రి గారిని తొలగించాలనే డిమాండ్‌తో ఉద్యమాలు చేసి విజయం సాధించారు. నేటి యువతకు ఉద్యమం కూడా ఆదర్శం. ఇప్పుడున్న యువతకు పోరాట వారసత్వం తెలుసుకోవాల్సిన అవసరం కూడా ఉంది. రాష్ట్రంలో ప్రతిపక్ష నాయకులు కూడా ఇది తెలంగాణ సాయుధ పోరాట గడ్డ అని, ఇక్కడ మతోన్మాద శక్తుల ఆటలు సాగనివ్వమని తమ ప్రసంగాల్లో ఘాటుగా విమర్శలు చేస్తారు. కానీ బీజేపీ మాత్రం తెలంగాణ సాయుధ పోరాటాన్ని హిందూ--ముస్లిం కొట్లాటగా చిత్రీకరించి లాభపడాలని ప్రతిసారి అనుకుంటుంది. కానీ తెలంగాణ ముమ్మాటికి విలీన పోరాటం మాత్రమే. మతోన్మాద శక్తుల ఆటలు ఈ తెలంగాణ గడ్డపై సాగనివ్వం.

# సాయుధ పోరాట అమరవీరుల వారోత్సవాలు






**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా కేంద్రం మున్సిపల్ కార్యాలయం ముందు తెలంగాణ ప్రాంతంగా సాయుధ పోరాట అమరవీరుల వారోత్సవాల సందర్భంగా కామారెడ్డి పట్టణానికి చెందిన పనిహారం రంగాచారికి ఘనంగా నివాళులర్పించిన భారత కమ్యూనిస్టు పార్టీ. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సిపిఐ జాతీయ నాయకురాలు వర్ష పద్మ జాతీయ నాయకురాలు. పశ్య పద్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తెలంగాణ రైతంగ సాయుధ పోరాటాల వారోత్సవాల సందర్భంగా కామారెడ్డి ముద్దుబిడ్డ రంగాచారి కి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో 5000 మంది యువకులు అమరవీరులయ్యారని అలాగే లక్షలాది ఎకరాల భూమిని పంపిణీ చేసిన దొర బాంచన్ వెట్టి చాకిరి విముక్తి చేసిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీని ఆమె అన్నారు అలాగే తెలంగాణ రైతన్న సాయుధ పోరాటం అమరవీరుల్లో మగ్గం మొయినుద్దీన్ రావి నారాయణ రెడ్డి పరిహారం రంగాచారి బద్దం ఎల్లారెడ్డి అనేకమంది మహనీయులు నైజం నవాబుకు వ్యతిరేకంగా దేశ స్వతంత్రం వచ్చిన తెలంగాణకు విముక్తి కావాలని స్వతంత్రం కావాలని 1948 ప్రాంతంలో రాష్ట్ర జీవితం గడిపి నైజాం నవాబ్ నిజాముకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించి భారతదేశ చరిత్రలో తెలంగాణ సాయుధ పోరాటాన్ని నిర్వహించిన చరిత్ర తెలంగాణ అమరవీరులదని చాకలి ఐలమ్మ దొడ్డి కొమురయ్య బందగి పుచ్చలపల్లి సుందరయ్య మొయినుద్దీన్ లాంటి వేలాదిమంది యువకులు ప్రాణ త్యాగం చేసి నాడు నైజాం కు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించి తెలంగాణను విముక్తి చేసుకోవడం జరిగిందని దున్నేవానికి భూమి తినడానికి అన్నం కట్టుకోవడానికి ఇల్లు గూడు, గుడిసె లాంటి నినాదంతో నిజాం నవాబులు గద్దె దించిన చరిత్ర కమ్యూనిస్టులదని దీనిని వర్గీకరిస్తూ విమోచన వీలు విలీనం అనే పేరుతో తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొనని పార్టీలు చెప్పుకోవడం సరైంది కాదని ఆమె అన్నారు ఇప్పటికైనా తెలంగాణ సాయుధ పోరాటాల అమరవీరుల ఎల్ ఎల్ ఎల్ఎల్ ఎల్చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ భారత కమ్యూనిస్టు పార్టీ. నేషనల్ కౌన్సిల్ సభ్యురాలు పద్మ కామారెడ్డి జిల్లా కార్యదర్శి,ఎల్ దశరథ్ రాజిరెడ్డి రాజేశ్వర్ సిపిఐ జిల్లా కార్యదర్శి, జిల్లా నాయకులు లక్ష్మణ్ రాజిరెడ్డి శ్రీనివాస్ బైరమ్మ పద్మ రాజమణి లక్ష్మి మైపాల్ శ్రీనివాస్ దేవయ్య గౌతమ్ నర్సింలు బాబు రాజారాం జి రాజు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఖరీఫ్ 2026-27 ధాన్యం కొనుగోళ్లకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

-మొదటిపేజీ తరువాయి

4,59,295 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని టీజీఎస్సీ ఎస్సీఎల్ ద్వారా కొనుగోలు చేయాలని లక్ష్యంగా నిర్దేశించినట్లు అధికారులు వివరించారు. నోటిఫై చేసిన ఏడు సన్న రకాల ధాన్యం రాకలు అక్టోబర్ 2026 రెండో వారంలో బాన్సువాడ, ఎల్లారెడ్డి, పిట్లం డివిజన్లలో, అనంతరం నవంబర్ మొదటి వారంలో కామారెడ్డి డివిజన్‌లో ప్రారంభమయ్యే అవకాశం ఉందని సమావేశంలో తెలిపారు.

జిల్లా వ్యాప్తంగా ఐకెపి, పిఎసిఎస్ ల ఆధ్వర్యంలో 414 ధాన్యం కొనుగోలు కేంద్రాలు (పి పి సిలు) ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఎన్ ఆర్ ఎస్ సి సర్వే ఆధారంగా వరద ముప్పు ఉన్నట్లు గుర్తించిన 34 పి పి సి లను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

కొనుగోలు ప్రక్రియ, నిబంధనలు,పి సి ఎస్ ఏ పి ప్రమాణాలపై అన్ని సొసైటీ సెక్రటరీలు, ఏపిఎం లు, పి పి సి ఇన్‌చార్జ్‌లకు సెప్టెంబర్ 22, 2026న శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లోని మౌలిక సదుపాయాలకు సంబంధించిన ఫొటోలను తప్పనిసరిగా వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా మాత్రమే అప్‌లోడ్ చేయాలని, నకిలీ లేదా డౌన్‌లోడ్ చేసిన ఫొటోలను అప్‌లోడ్ చేయడాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించరాదని స్పష్టం చేశారు.

ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన మౌలిక సదుపాయాలపై కూడా జిల్లా కలెక్టర్ సమీక్షించారు. అవసరమైన మేరకు ధాన్యం క్లీనర్లు, తేమ కొలిచే పరికరాలు, వెయింగ్ స్కేల్స్, హస్క్ రిమూవర్లు ఇప్పటికే సమకూర్చినట్లు అధికారులు తెలిపారు. అదనంగా అవసరమైన టార్పాలిన్లు, ఆటోమేటిక్ ప్యాడీ క్లీనర్లను త్వరితగతిన సమకూర్చాలని కలెక్టర్ ఆదేశించారు.

ధాన్యం నిల్వ కోసం ఇప్పటివరకు సుమారు 70,000 మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యాన్ని ఏఎంసి గోడౌన్లు, డిఫాల్ట్ రైస్ మిల్లులు, ఇతర ప్రాంతాల్లో గుర్తించినట్లు అధికారులు తెలిపారు. అదనంగా పొరుగు రాష్ట్రం కర్ణాటకలోని బీదర్ పరిసర ప్రాంతాల్లో కూడా ధాన్యం నిల్వకు అవసరమైన సౌకర్యాల ఏర్పాటుకు అవకాశాలను పరిశీలించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

గత సీజన్‌కు సంబంధించిన పాత గన్నీలను రైస్ మిల్లర్లు త్వరితగతిన తిరిగి అప్పగించాలని ఆదేశించారు. ధాన్యం రవాణాకు వినియోగించే వాహనాలన్నీ సెప్టెంబర్ 25, 2026లోపు జిపిఎస్ సదుపాయంతో సిద్ధంగా ఉండేలా రవాణా కాంట్రాక్టర్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. గత రబీ 2025-26 సీజన్‌లో ఎదురైన జాప్యాలను దృష్టిలో ఉంచుకుని, ధాన్యం రాకలు ప్రారంభమయ్యే సమయానికి ముందుగానే అన్ని కొనుగోలు కేంద్రాల్లో తగిన సంఖ్యలో హమాలీలు అందుబాటులో ఉండేలా కొనుగోలు సంస్థలు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచించారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి జాప్యం, ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, శిక్షణ కలెక్టర్ రవితేజ, సివిల్ సప్లై అధికారి వెంకటేశ్వర్లు, డీఆర్‌డీఓ దామోదర్ రెడ్డి, డీఎం శ్రీకాంత్, డీసీఓ రామ్మోహన్, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి, సంబంధిత జిల్లా అధికారులు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# అంకోల్‌లో రేషన్ కార్డుల పంపిణీ

అర్హులైన లబ్ధిదారులకు కార్డుల అందజేత

సర్పంచ్ సుంచు జమున మోహన్ యాదవ్ ఆధ్వర్యంలో కార్యక్రమం



**నస్రుల్లాబాద్, ప్రజాజ్యోతి సెప్టెంబర్ 16:** నస్రుల్లాబాద్ మండలం అంకోల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ సుంచు జమున మోహన్ యాదవ్ ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులను అందజేశారు. రేషన్ కార్డులు పొందిన లబ్ధిదారులు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అందే ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుగుణ సాయిలు, జీపీఓ మైసయ్య, కారోబార్ గంగారం, గ్రామ పెద్దలు, ప్రజలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్యాయత్నాన్ని అడ్డుకున్న పోలీసులు

**భార్యతో గొడవపడిన ఓ వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటానంటూ డయల్ 112కు ఫోన్ చేయగా, పోలీసులు సకాలంలో స్పందించి అతడిని కాపాడారు.**



**డోంగ్లి సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి)** ఈ ఘటనకు సంబంధించిన వివరాలను మద్నూర్ ఎస్సై మోహన్ రెడ్డి తెలిపారు. డోంగ్లి మండలం మోఘా గ్రామానికి చెందిన ధన్నూరే హుల్లప్ప (35) భార్యతో గొడవపడిన అనంతరం తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటానంటూ డయల్ 112కు సమాచారం అందించాడు. విషయం తెలుసుకున్న మద్నూర్ పోలీస్‌స్టేషన్లో విధుల్లో ఉన్న కానిస్టేబుల్ సీహెచ్. విఠల్, జి. శ్రావణ్ వెంటనే స్పందించి ఘటనా స్థలానికి చేరుకున్నారు. హుల్లప్పకు ధైర్యం చెప్పి, కౌన్సెలింగ్ నిర్వహించారు. పోలీసుల చొరవతో అతడు ఆత్మహత్యాయత్నాన్ని విరమించుకున్నట్లు ఎస్సై మోహన్ రెడ్డి తెలిపారు. సకాలంలో స్పందించి ప్రాణాపాయం నుంచి కాపాడిన పోలీసులను స్థానికులు అభినందించారు.

# జపాన్ విద్యా విధానంపై కలెక్టర్‌కు వివరించిన ఉపాధ్యాయులు



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి)** జపాన్‌లో నిర్వహించిన టీచర్ ఎక్స్‌పోజర్ విజిట్--2026లో పాల్గొని తిరిగి వచ్చిన కామారెడ్డి జిల్లా చిన్నమల్లారెడ్డి ఉన్నత పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు పిల్లమారి ప్రవీణ్ కుమార్, కొండాపూర్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు ఇందిర బుధవారం జిల్లా కలెక్టర్‌ను కలిసి జపాన్‌లో ప్రత్యక్షంగా పరిశీలించిన విద్యా విధానం, బోధనా పద్ధతులు, పాఠశాలల నిర్వహణ తీరును వివరించారు. ఈ సందర్భంగా వారు జపాన్‌లోని పాఠశాలలను సందర్శించి పరిశీలించిన విద్యార్థి కేంద్రీకృత బోధన, క్రమశిక్షణ, నైతిక విలువలు, సమయపాలన, పరిశుభ్రత, స్వయం బాధ్యత, సహకార భావన, ప్రయోగాత్మక విద్య తదితర అంశాలను కలెక్టర్‌కు వివరించారు. విద్యతో పాటు విద్యార్థుల్లో బాధ్యతాయుత ప్రవర్తన, స్వీయ నియంత్రణ, సామాజిక బాధ్యతలను పెంపొందించేందుకు జపాన్ పాఠశాలల్లో అనుసరిస్తున్న విధానాలు తమను ఆకట్టుకున్నాయని తెలిపారు. అలాగే జపాన్ విద్యా విధానంలోని తమకు ఉపయోగకరంగా అనిపించిన అంశాలను తెలంగాణ పాఠశాలల్లో స్థానిక పరిస్థితులకు అనుగుణంగా అమలు చేసేందుకు ఉపాధ్యాయులతో పంచుకుంటామని చెప్పారు. ఎక్స్‌పోజర్ విజిట్ ద్వారా పొందిన అనుభవాలు, కొత్త బోధనా పద్ధతులు విద్యార్థుల అభ్యసన ప్రమాణాలను మెరుగుపరచడంలో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జపాన్ ఎక్స్‌పోజర్ విజిట్‌లో పాల్గొన్నందుకు జేసీఈ డైరెక్టర్ అందించిన ధ్రువీకరణ పత్రాలను జిల్లా కలెక్టర్‌కు చూపించి తమ అనుభవాలను వివరించారు.

# తెలంగాణ సాయుధ పోరాటయోధుడు
# కామ్రేడ్ కందాళ లక్ష్మణాచార్యులు

-- తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు

-- జె.జె.సి.పి. బాబూరావు రీసెర్చ్ స్కాలర్

**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి)** నిజాం నిరంకుశత్వానికి, దొరల దాష్టీకాలకు మరియు భూస్వాముల ఆగడాలను వ్యతిరేకంగా భారత కమ్యూనిస్టు పార్టీ (సి.పి.ఐ) నేతృత్వంలో భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం 1946 నుండి 1951వరకు కొనసాగిన 'తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం' ప్రపంచ చరిత్రలోనే ప్రముఖ స్థానాన్ని సముపార్జించుకుని నిత్యనూతన చైతన్య ప్రవంతిగా వెలుగొందుతూనే ఉంది. తెలంగాణ సాయుధ పోరాటంలో 'దున్నేవాడిదే భూమి' అనే నినాదం మార్మోగిపోయింది. 'బాంచెన్ దొరా ... నీ కాళ్లు మొక్కుతా' అన్న పీడిత ప్రజానీకం ఆయుధాలు చేబూని దొరల, భూస్వాముల, పెత్తందారుల అరాచకాలను అంతమొందించారు. ఈ తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగు వేల మంది అమరుల త్యాగాలతో వేలాది గ్రామాలు వెట్టి చాకిరి నుండి విముక్తి పొందడమే కాకుండా పది లక్షల ఎకరాల భూములు పేద ప్రజలకు పంపిణీ చేయబడ్డాయి. బ్రిటీష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా, నిజాం నిరంకుశ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కామ్రేడ్ కందాళ లక్ష్మణాచార్యులు సమరశీల పోరాటాలు నిర్వహించారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో రాజరికం ముసుగులో కొనసాగిస్తున్న నియంతృత్వానికి వ్యతిరేకంగా, భూస్వాముల దోపిడీ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ఆయన నిరంతరం ఉద్యమించారు. అలాగే అంటరానితనం, కులవివక్ష, బానిసత్వం లకి వ్యతిరేకంగా ఉద్యమించి పీడిత ప్రజానీకానికి అండగా నిలిచి వారిని చైతన్యవంతులను చేయడంలో ఆయన విశేష కృషి చేశారు.కుటుంబ ఆస్తిని లూటీ చేసిననూ, భార్యా-పుత్రులను హింసించిననూ మరియు తన తల్లిదండ్రులను హత్య గావించిననూ ఆయన ఏమాత్రం అధైర్యపడకుండా చెక్కుచెదరని ఆత్మవిశ్వాసంతో అటు భారత జాతీయోద్యమంలోనూ, ఇటు తెలంగాణ సాయుధ పోరాటంలోనూ అవిశ్రాంతంగా ఉద్యమించి ఎందరికో ఆదర్శంగా నిలిచారు. కందాళలక్ష్మణాచార్యులు 1921 లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ( ప్రస్తుత నాగర్ కర్నూలు) లోని పెద్ద ముద్దునూర్ గ్రామంలో రుక్మిణమ్మ, రామకృష్ణాచార్యులు దంపతులకు ద్వితీయ సంతానంగా జన్మించారు. ఆయన 1939 లో వనపర్తిలో 'శారదా భక్త సమాజం' అనే విద్యార్థి సంఘాన్ని స్థాపించి విద్యార్థులను చైతన్యపరిచి అనేక ఆందోళనలు నిర్వహించారు. దేశభక్తిపూరితమైన గేయాల ద్వారా, దేశ స్వాతంత్ర్య నినాదాల ద్వారా విద్యార్థుల్లో దేశభక్తిని తద్వారా స్వాతంత్ర్య చైతన్యాన్ని కలిగించారు. హైదరాబాద్ లో ఉన్న ఉస్మానియా యూనివర్సిటీ నుండి డిగ్రీ అభ్యసించి విశ్వవిద్యాలయంలో విద్యార్థి ఉద్యమాలలో పాల్గొన్నారు. అలాగే హైదరాబాద్ నగరంలో మున్సిపల్ కార్మికుల సంఘం, రోడ్డు కూలీల సంఘం మరియు ఆల్విన్ ఫ్యాక్టరీ కార్మిక స్థాపించడమే కాకుండా వారి సమస్యల పరిష్కారాల కోసం





ఉద్యమించారు.కందాళ లక్ష్మణాచార్యులు 1942 లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని లెక్కలేనన్ని లాఠీ దెబ్బలు తిన్నారు. ఆ సమయంలోనే ఆయన భారత కమ్యూనిస్టు పార్టీ (సి.పి.ఐ) లో చేరారు. 1945 లో హైదరాబాద్ స్టూడెంట్ యూనియన్ ( హెచ్.ఎస్.యు) కార్యక్రమంలో భాగంగా కందాళ లక్ష్మణాచార్యులు జాతీయ జెండాను ఎగురవేశారు. 1946 నుండి మహబూబ్ నగర్ జిల్లాలో కొల్లాపూర్, అచ్చంపేట, నాగర్ కర్నూలు, వనపర్తి మొదలైన ప్రాంతాలలో ఆయన కమ్యూనిస్టు పార్టీని విస్తరింపజేశారు. 1947 ఆగస్టు 15 నాడు నిజాం భయంకర ఛాయల్లో ప్రభుత్వ దమనకాండ మధ్యన ప్రప్రథమంగా హైదరాబాద్ లోని ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యాలయం పైన స్వాతంత్ర్య జెండాను ఎగురవేసి అరెస్టు అయ్యారు. ఆ తర్వాత మహబూబ్ నగర్ జిల్లాలో ప్రజలను సమీకరించి నిజాం ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి శిక్షణ అందించారు. ఆయన నేతృత్వంలో 1948 లో పెద్దకొత్తపల్లి పోలీసు స్టేషన్ పై దాడిచేసి ఆయుధాలను ఎత్తుకెళ్లడమే కాకుండా పోలీసు స్టేషన్ ని తగులబెట్టారు.ఆ 1948 లో నిజాం ప్రభుత్వం కందాళ లక్ష్మణాచార్యులను అరెస్ట్ చేసి రెండు సంవత్సరాల పాటు కాళ్ళకు ఇనుప సంకెళ్ళు తగిలించి కఠిన కారాగార శిక్షని విధించింది. కాని ఆయన తన ఎనిమిది మంది అనుచరులతో కలిసి జైలు గోడలు బద్దలుకొట్టి బయటపడడమే కాకుండా రజాకార్ అల్లరి మూకను ఢీకొన్నారు. పెద్ద లింగారెడ్డిని గుంటూరులో దాచిపెట్టిన భూస్వాములు 'ఆయనను కమ్యూనిస్టులు చంపివేశారు' అని అనాథ శవాన్ని తీసుకువచ్చి సి.పి.ఐ పార్టీ మీద అబద్ధపు కుట్ర కేసు పెట్టారు. 'నక్కలపల్లి కుట్ర కేసు' గా నమోదైన ఈ కేసు అప్పట్లో మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టించగా ఈ కుట్ర కేసుని కందాళ లక్ష్మణాచార్యులు ఛేదించి కేసు పెట్టిన వారికి అప్పజెప్పి ఆ అబద్ధపు కుట్ర కేసుని నిలువరించి భూస్వాముల కపటనీతిని బహిర్గతపరచి పార్టీ ప్రతిష్ఠతను కాపాడారు.

కందాళ లక్ష్మణాచార్యులు నల్లమల అడవులు కేంద్రంగా అజ్ఞాతవాసం గడుపుతూ సాయుధ పోరాటాలలో పాల్గొన్నారు. ముఖ్యంగా దేవరకొండ నుండి కృష్ణా నది దాకా కామ్రేడ్ బి.ఎన్.రెడ్డి, కామ్రేడ్ రంగక్క నాయకత్వంలో ఉన్నటువంటి అనేక సాయుధ దళాలను సమన్వయం చేసుకుంటూ ఆయన ముందుకు సాగారు. ముమ్మాయిపల్లి, శాయిన్ పల్లి లలో భూస్వాములకు వ్యతిరేకంగా కందాళ లక్ష్మణాచార్యులు భూపోరాటాలు చేసి పేదలకు భూములు పంచారు. ఆనాడు ఆయన నేతృత్వంలో కొనసాగిన భూపోరాటాల ఫలితంగానే నేడు నాగర్ కర్నూలు, వనపర్తి ప్రాంతాలలో ఈరోజు భూములు పండించుకొంటున్నారు.

నిజాం పాలన అంతం అయిననూ తర్వాత వచ్చిన కాంగ్రెస ప్రభుత్వం కమ్యూనిస్టు పార్టీపై నిషేధం విధించిన దరిమిలా మళ్ళీ కందాళ లక్ష్మణాచార్యుల కోసం వేటాడటం ప్రారంభించింది. ఈ విషమ నిర్బంధ పరిస్థితులలో ఆయన మరలా రహస్య జీవితాన్ని గడిపారు. అయిదు సంవత్సరాల జైలు జీవితాన్ని మరియు అనేక నెలల పాటు అజ్ఞాత జీవితాన్ని ఆయన అనుభవించారు. కందాళ లక్ష్మణాచార్యులు సహచరి యశోదమ్మ ఆయనతో కలిసి అనేక ప్రజా పోరాటాలలో మరియు అజ్ఞాతంలోనూ ఉద్యమించారు.

సి.పి.ఐ పార్టీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శిగా కందాళ లక్ష్మణాచార్యులు 1952 నుండి 1967 వరకు పనిచేశారు. ఆయన కష్టజీవులకు నాయకత్వం వహించి ప్రజాస్వామికవేత్తలను సమీకరించి కమ్యూనిస్టు పార్టీని మహబూబ్ నగర్ జిల్లాలోని ఏడు తాలూకాలలోకి విస్తృతపరిచారు. 1967 అసెంబ్లీ ఎన్నికల్లో కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఆయన పోటీ చేశారు. కందాళ లక్ష్మణాచార్యులు 1972 లో అప్పటి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నుండి 'తామ్ర పత్ర స్వాతంత్ర్య సమరయోధుల ధ్రువపత్రాన్ని' స్వీకరించారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుండి ఈ ధ్రువపత్రాన్ని స్వీకరించిన మొదటి వ్యక్తి ఆయనే కావడం గమనార్హం. తన జీవితాన్ని ప్రజా ఉద్యమాలకు అంకితం అనేక సవాళ్లను అధిగమించి పీడిత ప్రజానీకం అభ్యున్నతి కోసం అవిశ్రాంతంగా ఉద్యమించిన కందాళ లక్ష్మణాచార్యులు 1976 జనవరి 10 నాడు వీర మరణం చెందారు. అంతిమంగా ఆయన ప్రజా హృదయాలలో ఎన్నటికి చెరగని 'పోరాట స్ఫూర్తి'గా వెలుగొందుతూనే ఉన్నారు.

## బిజెపి పార్టీలో భారీ చేరికలు




**లింగంపేట్ సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి)** లింగంపేట మండల పార్టీ కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జపాన్ శాస్త్రవేత్త డాక్టర్ పైడి ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో బిజెపి పార్టీలోకి భారీ చేరికలు జరిగాయి. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జపాన్ శాస్త్రవేత్త డాక్టర్ పైడి ఎల్లారెడ్డి మాట్లాడుతూ యువతనే ఈ దేశానికి వెన్నుముఖ అని లింగంపేట మండల అధ్యక్షుడు బొల్లారం క్రాంతికుమార్ ఆధ్వర్యంలో లింగంపేట్ లో సుమారు వందమంది (100)యువకులు చేరడం సంతోషకరమని బిజెపి పార్టీ సిద్ధాంతాలను మరియు నరేంద్ర మోడీ దేశంలో చేస్తున్నటువంటి అభివృద్ధిని యువత గ్రహిస్తున్నారు. లింగంపేట మండలంలో భారీ ఎత్తున త్వరలో యువకులు చేరనున్నారని లింగంపేట పట్టణ యువకులు భారీ ఎత్తున పార్టీలో చేరి పార్టీకి మరింత బలాన్ని చేకూర్చారని వీరందరికీ ఎల్లవేళలా అండ దండ ఉంటూ నరేంద్ర మోడీ మరియు బిజెపి సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.అనంతరం బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు బొల్లారం క్రాంతి కుమార్ మాట్లాడుతూ యువకులంతా స్వచ్ఛందంగా బిజెపి పార్టీలో చేరడం చాలా సంతోషకరమని లింగంపేట పట్టణ కేంద్రంలో సుమారు వందమంది యువకులు మరికొన్ని రోజుల్లో మరొక 200 మంది యువకులు భారీ ఎత్తున పార్టీలో చేరానున్నారని దేశంలో నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి ఎల్లారెడ్డి నియోజకవర్గంలో పైడి ఎల్లారెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలకు యువత మరియు ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలు పైడి ఎల్లారెడ్డి లాంటి నాయకుడు కావాలని వారు అధికారం లో లేకుండా ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ముందు ఉండడం వారి సొంత డబ్బులు వెచ్చించి ప్రజాసేవ చేయడం చాలా గర్వకారణమని ఎల్లారెడ్డి నియోజకవర్గానికి పైడి ఎల్లారెడ్డి లాంటి నాయకుడు అవసరమని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు శివన్న, నవీన్ కుమార్, ఎల్లారెడ్డి నియోజకవర్గ బీజేవైఎం నాయకులు దాసరి అనిల్ కుమార్, మండల ఓబిసి మూర్చ అధ్యక్షులు నంద్యాల ఉదేశ్,మండల కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి రాజారాం, రమేష్, పట్టణ అధ్యక్షులు నరేష్ భగవాన్, బిజెపి వార్డు సభ్యులు పారి పల్లి సంతోష్ కుమార్, రాజారామ్ తల్వార్ సాయిలు, సంగమేశ్వర్, బెస్త లక్ష్మణ్, లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## చందాలు లేకుండా ఐదేళ్లుగా బాలల సంఘం ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలు

భక్తిశ్రద్ధలతో శ్రీపతి బాలల సంఘం వినాయక ప్రతిష్ఠాపన






**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 16 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో శ్రీపతి బాలల సంఘం ఆధ్వర్యంలో వినాయక ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా బాలల సంఘం సభ్యులు ముందుండి గణనాథుడి మండపాన్ని ఏర్పాటు చేసి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు.

శ్రీపతి బాలల సంఘం ఆధ్వర్యంలో గత ఐదు సంవత్సరాలుగా ఎలాంటి ప్రత్యేక చందాలు వసూలు చేయకుండా, గల్లీలోని ప్రజలు తమకు తోచిన విధంగా సహకారం అందిస్తూ వినాయక ఉత్సవాలను నిర్వహించడం విశేషంగా నిలుస్తోంది. గల్లీలోని ప్రతి ఒక్కరి సహకారంతో బాలల సంఘం సభ్యులు మండపం ఏర్పాటు చేయడంతో పాటు ఐదు రోజుల పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా ఉత్సవాల్లో భాగంగా భక్తులకు అన్నదానం చేయడం ఆనవాయితీగా కొనసాగిస్తున్నారు. బాలల సంఘం సభ్యులు చిన్న వయస్సు నుంచే ఐకమత్యంతో ముందుకు వచ్చి వినాయక ఉత్సవాలను నిర్వహించడం పట్ల గల్లీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉత్సవాల నిర్వహణలో బాలల సంఘానికి గల్లీ ప్రజలు అన్ని విధాలుగా అండగా నిలుస్తూ అవసరమైన ఏర్పాట్లలో సహకరిస్తున్నారు. దీంతో ప్రతి సంవత్సరం వినాయక ఉత్సవాలు మరింత ఉత్సాహంగా జరుగుతున్నాయి. ఈ ఏడాది ప్రతిష్ఠాపన కార్యక్రమంలో దీక్షిత్ పాటిల్, నిహాల్, రిషిక్ పాటిల్ తదితర బాలల సంఘం సభ్యులు పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించారు. అలాగే ఏఎంసీ డైరెక్టర్ లోకోటి సుదర్శన్ రావు, ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు యమునతో పాటు వార్డు ప్రజలు కార్యక్రమంలో పాల్గొని గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఐదు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన అనంతరం గణనాథుడిని నిమజ్జనం చేయనున్నట్లు బాలల సంఘం సభ్యులు తెలిపారు. ఎలాంటి చందాల ఒత్తిడి లేకుండా గల్లీ ప్రజల సహకారంతో ఐదేళ్లుగా వినాయక ఉత్సవాలు, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించడం ఆదర్శప్రాయమని స్థానికులు పేర్కొన్నారు. బాలల సంఘం సభ్యుల ఐక్యతను, సేవా స్ఫూర్తిని గల్లీ ప్రజలు అభినందించారు.

## దేవునిపల్లి కుర్మ సంఘం ఆడపిల్లల ఆధ్వర్యంలో వినాయక ప్రతిష్ఠాపన

11 ఏళ్లుగా సంప్రదాయాన్ని కొనసాగిస్తున్న కుర్మ సంఘం ఆడపిల్లలు



**కామారెడ్డి, టౌన్ సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మండలం దేవునిపల్లి గ్రామంలో కుర్మ సంఘానికి చెందిన ఆడపిల్లలు గత 11 సంవత్సరాలుగా వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ప్రతి సంవత్సరం తమ సొంతంగా ఏర్పాట్లు చేసుకుంటూ వినాయకుడిని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు, భక్తి కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగిస్తున్నారు. గత 11 ఏళ్లుగా ఎలాంటి ఆటంకాలు లేకుండా వినాయకుడిని ప్రతిష్ఠించి ఉత్సవాలను నిర్వహిస్తూ తమలోని ఐక్యతను, భక్తిభావాన్ని చాటుకుంటున్నారు. వినాయక చవితి సందర్భంగా మండపాన్ని అందంగా అలంకరించి, ప్రతిరోజూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా మహిళలు, యువతులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొంటూ భక్తి కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నారు. కుర్మ సంఘం ఆడపిల్లలు ముందుండి వినాయక ఉత్సవాలను నిర్వహించడం గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. చిన్న వయస్సు నుంచే భక్తి, ఐక్యత, సేవాభావంతో కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తున్నారని గ్రామస్థులు అభినందిస్తున్నారు. గత 11 సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయాన్ని భవిష్యత్తులోనూ కొనసాగిస్తూ మరింత ఘనంగా వినాయక ఉత్సవాలు నిర్వహించాలని వారు ఆకాంక్షిస్తున్నారు. వినాయకుడి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కుర్మ సంఘం ఆడపిల్లలు ఆకాంక్షించారు. ఉత్సవాల సందర్భంగా గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.

## కవల శిశువుల మృతితో విషాదం

.. కుటుంబానికి రూ.2 లక్షల ఆర్థిక సాయం




**కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి)** మాజీ అధ్యక్షులు లింబాద్రి కుటుంబంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. లింబాద్రి గారి సతీమణికి ప్రసవ సమయంలో కవల పిల్లలు జన్మించగా, పుట్టిన వెంటనే ఇద్దరు శిశువులు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఒకవైపు కవల పిల్లలను కోల్పోయిన బాధ, మరోవైపు వైద్య ఖర్చుల భారం కుటుంబాన్ని ఆందోళనకు గురిచేసింది. ఈ విషయం శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ అలీ గారి దృష్టికి రావడంతో ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి పరిస్థితిని తెలుసుకున్నారు. చికిత్స, ఆసుపత్రి ఖర్చుల వివరాలను అడిగి తెలుసుకోగా సుమారు రూ.30 లక్షల వరకు ఖర్చు అయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విషయాన్ని తెలుసుకున్న శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ అలీ గారు వెంటనే స్పందించి రూ.2 లక్షల ఆర్థిక సహాయం అందజేశారు. కష్ట సమయంలో అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించినందుకు కుటుంబ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

కవల శిశువులను కోల్పోయిన కుటుంబానికి ఈ సమయంలో అండగా నిలవడం మానవతా దృక్పథానికి నిదర్శనమని స్థానికులు పేర్కొన్నారు. కుటుంబానికి అన్ని విధాలుగా సహకారం అందించేందుకు ముందుకు రావడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

# ఆదివాసీల 'పెద్దల' పండుగ





**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి)** ఆదివాసీ జీవన విధానం, సంస్కృతి, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా జరుపుకునే ప్రధాన పండుగ పెద్దల పండుగ– కొత్తల పండుగ. ఆదివాసీ సమూహాలు జరుపుకునే పండుగలు కేవలం వినోదం కోసం జరుపుకునే వేడుకలు కావు. అవి ప్రకృతి ఆరాధనకు సంకేతాలు. పూర్వీకులు, కుటుంబ బంధాలు, గ్రామ సమైక్యత, ఆచార సంప్రదాయాలను ఒకదానితో ఒకటి విడదీయలేనివి. వారి సంస్కృతిక జీవన విధానం తెలిపే ముఖ్యమైన సంప్రదాయాల్లో కోయ ఆదివాసీ సమాజంలో కనిపించే కొత్తల పండుగ లేదా పెద్దల పండుగ ఒకటి. ఈ పండుగను భాద్రపద మాసం ఉత్తర కార్తే బుధ, గురు వారాల్లో జరుపుకుంటారు. ఈ సందర్భంలో పూర్వీకులను లేదా ఇటీవల గతించిన పెద్ద వారిని, కుల పెద్దలను స్మరించుకుంటారు కనుక పెద్దల పండుగ అని, ఇంటి కొత్తకోడళ్ళను కలుపుకోవడం మరియు కొత్తగా పండిన పంటలను ఇంటిలోకి తెచ్చుకోవడం జరుగుతుంది కనుక కొత్తల పండుగ అని చెబుతారు.

**పూర్వీకులను స్మరించుకోవడం...!**

కొత్తల పండుగలో ప్రధానమైన భావం తమకు జీవనాన్ని, కుటుంబ వారసత్వాన్ని అందించిన పూర్వీకులను స్మరించుకోవడం. తాతలు, ముత్తాతలు, అంతకుముందు తరాల నుంచి మరణించిన కుటుంబ పెద్దలను గుర్తుచేసుకుంటూ వారికి గౌరవం సమర్పించడం, శ్రద్ధాంజలి. జోహార్లు ఘటించడం. కొన్ని ప్రాంతీయ ఆచారాల్లో మూడు తరాల పెద్దలను ప్రత్యేకంగా స్మరించే సంప్రదాయం ఆదివాసీల్లో వారసత్వంగా వస్తూ ఉంది. అందువల్ల ఈ పండుగతో గతాన్ని గుర్తుచేసుకోవడంతో పాటు తరతరాల మధ్య అనుబంధాన్ని కొనసాగించే ఒక సాంస్కృతిక వారధిగా నిలుస్తుందని చెప్పవచ్చు.

**కొత్త జంటలకు పెద్దల పరిచయం..!**

ఈ పండుగకు కుటుంబ బంధాలకు కూడా ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. కొత్తగా వివాహమైన కోడలు లేదా అల్లుడిని కుటుంబ పెద్దల సంప్రదాయంలోకి తీసుకువచ్చి, తమ వంశ పూర్వీకులను స్మరించే కార్యక్రమంలో భాగస్వాములను చేస్తారు. అంటే కొత్త దంపతులను కుటుంబ వారసత్వంతో, పెద్దల ఆశీర్వాద భావనతో అనుసంధానం చేసి తమ వంశ చరిత్రను పరిచయం చేయడం దీనిలో ముఖ్యమైన ఘట్టం.

**ప్రకృతికి కృతజ్ఞత...!**

ఆదివాసీ జీవనం అడవి, భూమి, నీరు, చెట్లు, చేమలతో విడదీయలేని సంబంధం ఉంది. భూమి పండుగ, విత్తనం పండుగ తర్వాత చెట్టు పండుగ కాబట్టి ప్రకృతిలో భాగమైన చెట్టును పూజించడం స్పష్టంగా కనిపిస్తుంది. వర్షాకాలంలో సాగు చేసిన పంటలు చేతి కొచ్చినప్పుడు పంట ఫలాలను ముందుగా తమ ఇలవేల్పులకు, దేవతలకు సమర్పించిన తర్వాతే తాము తినే ఆచారం ఆదివాసీ ప్రాంతాల్లో ఉంది. చెట్ల నుంచి లభించే కొత్త కాయలు, పండ్లు, పంట ఉత్పత్తులను సేకరించి వాటిని దేవతలకు నైవేద్యంగా సమర్పించడం ద్వారా "ప్రకృతి ఇచ్చినదాన్ని ముందుగా ప్రకృతికే అర్పించాలి" అనే కృతజ్ఞతా భావాన్ని వ్యక్తం చేస్తారు. అన్ని పంటలు ఇంటికొచ్చిన తర్వాత కూడా కుల దేవతలకు, ఇలవేల్పులకు సమర్పించడం కూడా తరచుగా ఉంటుంది.

**ఇలవేల్పులు -- ప్రకృతి -- పూర్వీకులు..!**

కొత్తల పండుగలో ఇలవేల్పులను పూజించడం, పవిత్రంగా భావించే చెట్ల ఆకులను ఇంటికి తీసుకురావడం, పంటలను అలంకరణగా ఉపయోగించడం వంటి ఆచారాలు కనిపిస్తాయి. కొన్ని ప్రాంతాల్లో పాల ఆకులు, ఇప్ప ఆకులు వంటి వాటిని కూడా పూజా సంప్రదాయంలో ఉపయోగిస్తారు. దీంతో ఈ పండుగలో దేవతలను ఆరాధించడం, ప్రకృతికి కృతజ్ఞత చెప్పడం, పూర్వీకులను స్మరించడం, కుటుంబాన్ని కలుపుకోవడం అనే నాలుగు ముఖ్యమైన భావాలు ఒకదానితో ఒకటి ముడిపడి ఉంటాయి.

**గ్రామ సమైక్యతకు ప్రతీక...!**

పండుగ ఏర్పాట్లకు గ్రామ పెద్దలు, పూజారులు, కుటుంబ సభ్యులు కలిసి నిర్ణయాలు తీసుకునే సంప్రదాయం కూడా కొన్ని కోయలుండే ఏజెన్సీ ప్రాంతాల్లో ఉంది. పండుగ రోజు కుటుంబాలు, బంధువులు, గ్రామస్తులు కలిసి సంప్రదాయ కార్యక్రమాల్లో పాల్గొని నృత్యాలు చేస్తారు. అందువల్ల కొత్తల పండుగ వ్యక్తిగత కుటుంబ పూజ మాత్రమే కాకుండా గ్రామ సమాజాన్ని ఒకచోట చేర్చే సామూహిక సాంస్కృతిక కార్యక్రమం కూడా. ఈ కొత్తల పండుగ మనకు ఒక గొప్ప జీవన సందేశాన్ని అందిస్తుంది. అవి " పూర్వీకులను మరచిపోకూడదు -- ప్రకృతిని నిర్లక్ష్యం చేయకూడదు -- పంటను గౌరవించాలి -- కుటుంబ బంధాలను కాపాడాలి -- సమాజంతో కలిసి జీవించాలి.అందుకే కొత్తల పండుగను కేవలం ఒక పండుగగా కాకుండా ఆదివాసీ సమాజపు చరిత్ర, సంస్కృతి, ప్రకృతి ఆరాధన, పూర్వీకుల స్మృతి, కుటుంబ వారసత్వం, సామూహిక జీవన విలువలను తరతరాలకు అందించే సజీవ సంప్రదాయంగా చూడాలి."పూర్వీకుల జ్ఞాపకం మనకు మూలం,
ప్రకృతి మనకు జీవనాధారం,
కొత్త పంట మనకు ఆశీర్వాదం,
సమైక్యత మన సమాజానికి బలం."ఇలాంటి విలువలను తరతరాలకు అందించడమే కొత్తల పండుగ పెద్దల పండుగ యొక్క అంతరార్థం.


## లింగయ్యపల్లిలో కాంగ్రెస్‌లోకి బీజేపీ మూడవ వార్డు సభ్యురాలు దుమాల గౌరవ

**ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అలీ సమక్షంలో చేరిక**



**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మండలం లింగయ్యపల్లి గ్రామంలో రాజకీయ పరిణామం చోటుచేసుకుంది. గ్రామ సర్పంచ్ రాజయ్య ఆధ్వర్యంలో, కామారెడ్డి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అలీ సమక్షంలో బీజేపీకి చెందిన మూడో వార్డు సభ్యురాలు దుమాల గౌరవ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అలీ ఆమెకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై గౌరవ కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఈ సందర్భంగా తెలిపారు. గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని నాయకులు సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## క్యాసంపల్లి తండాలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ**

**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 16 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం క్యాసంపల్లి తండా గ్రామానికి చెందిన భూక్య సరోజ, పిపావత్ లలితలకు కళ్యాణ లక్ష్మి పథకం కింద మంజూరైన రూ.1,00,116 (ఒక లక్షా నూట పదహారు రూపాయలు) విలువైన చెక్కులను కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పేద కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి పథకం ఎంతో అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి తహసీల్దార్ హేమబిందు, జీపీఓ, గ్రామ సర్పంచ్ భూక్య శ్రీనివాస్తో పాటు గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాన్ని పారిశుద్ధ్యంగా చేపిస్తున్న సర్పంచ్




**డోంగ్లీ సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి)** డోంగ్లీ మండలం లింబూర్ గ్రామంలో సర్పంచ్ సుజాత శివ రెడ్డి గ్రామం పారిశుధ్యంగా ఉండే విధంగా కార్యాచరణ చేపట్టడం జరిగింది. బుధవారం రోజున పంచాయతీ కార్మికుల సహాకారం తో మురికి కాలువలు, వాటిలో కుర్కోపోయిన చెత్త చేదరాన్ని బయటకు తీసివేయించారు. ప్రధాన రోడ్లు శుభ్రంగా ఏర్పడే విధంగా పరి శుభ్రత ఏర్పార్చారు. వ్యర్థ మొక్కలను తీసి లింబూర్ గ్రామం పారిశుధ్యంగా ఏర్పడే విధంగా పంచాయతి ద్వారా కార్యాచరణ చేపట్టడం జరిగింది. వర్ష కాలం మూలంగా నీటి నిలువ ఉండకుండా, గ్రామ ప్రజలు వ్యాధిన పడకుండా మురికి కాలువలు శుభ్ర పర్చడం జరిగింది. ప్రతి ఒక్కరు తమ ఇంటి చుట్టూ పరిసరాలలో చిన్న చిన్న మొక్కలు, పూల మొక్కలు నాటి ఇంటి ఆవరణం ఒక తోట, ఉద్యహన వన మాల లాగా ఏర్పడే విధంగా మొక్కలు నాటాలి కోరారు. ఇంటి చుట్టూ మొక్కలు నాటడం మూలంగా ప్రకృతి ఆహ్లాదకరంగా ఉంటదాని తెలిపారు. ప్రతి ఒక్కరు ఇంటి చుట్టూ మొక్కలు నాటి పర్యావరాన్ని కాపాడి స్వచ్ఛమైన ప్రకృతిని ఆస్వాదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్,సుజాత శివ రెడ్డి,జీపీ కార్మికులు,తదితరులు పాల్గొన్నారు

## చద్మల్ తండా పాఠశాలలో ఏకరూప దుస్తుల పంపిణీ

**విద్యార్థులకు యూనిఫాంలు అందజేసిన ఏఏపీసీ చైర్మన్**



**గాంధారి, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని చద్మల్ తండా ఎంపీపీఎస్ పాఠశాలలో బుధవారం విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందజేస్తున్న కార్యక్రమంలో భాగంగా ఏఏపీసీ చైర్మన్ మాలి సేవ్ నారాయణ చేతుల మీదుగా విద్యార్థులకు యూనిఫాంలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఏకరూప దుస్తులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బస్సి దేవిసింగ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఓంకార్, పాఠశాల హెచ్ఎం విద్యాసాగర్, ఉపాధ్యాయులు మాంజ జోర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో పడి వ్యక్తి మృతి




**కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి)** లింగాపూర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి చెరువులో పడి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. దేవునిపల్లి ఎస్ఐ రంజిత్ తెలిపిన వివరాల ప్రకారం.. లింగాపూర్ గ్రామానికి చెందిన పిల్లి రవి (45), తండ్రి బాలయ్య, మంగళవారం రాత్రి కాలకృత్యాలకు వెళ్లేందుకు లింగాపూర్ చెరువు వద్దకు వెళ్లాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు చెరువులోకి దిగి నీటిలో మునిగి మృతి చెందినట్లు తెలిపారు. ఈ ఘటనపై మృతుడి భార్య పోలీసులకు ఫిర్యాదు చేయడంతో దేవునిపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకునేందుకు పోలీసులు విచారణ ప్రారంభించినట్లు ఎస్ఐ రంజిత్ తెలిపారు.

## చిన్న మల్లారెడ్డిలో పెన్షన్ దరఖాస్తుల పరిశీలన

**అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పెన్షన్ అందేలా చర్యలు**




**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి గ్రామంలో పెన్షన్ దరఖాస్తుల వెరిఫికేషన్ కార్యక్రమాన్ని గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టారు. గ్రామంలో కొత్తగా పెన్షన్ కోసం మొత్తం 86 దరఖాస్తులు అందగా, అందులో భాగంగా 30 దరఖాస్తులను అధికారులు పరిశీలించి వెరిఫికేషన్ పూర్తి చేశారు. మిగిలిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను కూడా దశలవారీగా పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా దరఖాస్తుదారులు సమర్పించిన వివరాలు, అర్హతలను పరిశీలించి, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అర్హత కలిగిన వారిని గుర్తించనున్నట్లు వెల్లడించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం పెన్షన్ అందేలా చర్యలు తీసుకుంటామని గ్రామ పంచాయతీ ప్రతినిధులు తెలిపారు. పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వెరిఫికేషన్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మిగిలిన దరఖాస్తుల పరిశీలనను కూడా త్వరితగతిన పూర్తి చేసి, అర్హులైన వారికి పెన్షన్ అందేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ పెన్షన్ వెరిఫికేషన్ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బీమాయల లక్ష్మీ, పంచాయతీ సెక్రటరీ రాజేందర్, సూపరింటెండెంట్ ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## చుక్కాపూర్‌లో ఘనంగా ముగిసిన ఉమ్మడి జిల్లా సెపక్‌తక్రా సెలక్షన్స్

**రెండు విభాగాల్లో సుమారు 90 మంది క్రీడాకారుల ప్రతిభకు పరీక్ష**



**కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మండలం చుక్కాపూర్ గ్రామంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా ఎస్ ఈ పి ఏ కె టి ఏ కె ఆర్ ఏ డబ్ల్యూ సెలక్షన్స్ పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా ముగిశాయి. ఉమ్మడి నిజామాబాద్--కామారెడ్డి జిల్లాల పరిధిలో నిర్వహించిన ఈ ఎంపిక పోటీల్లో బాల, బాలికల రెండు విభాగాల్లో కలిపి దాదాపు 90 మంది క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయడమే లక్ష్యంగా ఈ సెలక్షన్స్‌ను నిర్వహించారు. వివిధ పాఠశాలలకు చెందిన క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని తమ నైపుణ్యాలను ప్రదర్శించారు. పోటీల సందర్భంగా క్రీడాకారుల్లో ఉత్సాహం నెలకొంది. సెలక్షన్స్ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ మల్లికార్జున్ హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, పట్టుదల, ఏకాగ్రత, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. ప్రతిభ కలిగిన క్రీడాకారులకు సరైన అవకాశాలు కల్పిస్తే వారు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచగలరని పేర్కొన్నారు. ముగింపు కార్యక్రమానికి ఎా+ఖీ సెక్రటరీ శ్రీ ఈదా శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను అభినందించారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి క్రీడాకారుడు క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల పీడీ, టోర్నమెంట్ పాఠశాల హెచ్ఎం దేవేందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రసూల్, సీనియర్ పీడీ హీరాలాల్, పి ఈ టి ఏ టి ఎస్ జిల్లా అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, పి ఈ టి ఏ టి ఎస్ సెక్రటరీ బాణాల భాస్కర్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు నరసింహ రెడ్డి, తుమ్మ రమేష్ తదితరులు పాల్గొన్నారు. సెలక్షన్స్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేసిన నిర్వాహకులు, వ్యాయామ ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బందిని ఈ సందర్భంగా పలువురు అభినందించారు. క్రీడాకారులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తూ పోటీలను క్రమబద్ధంగా నిర్వహించారు. ఉత్సాహంగా సాగిన ఈ ఎంపిక పోటీలతో చుక్కాపూర్‌లో క్రీడా సందడి నెలకొంది.

# కామారెడ్డి విద్యార్థి త్రిశాంత్‌కు రాష్ట్రస్థాయి సెపక్ తక్రా పోటీలకు ఎంపిక




**ప్రతిభ చాటిన పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి**

**కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి విద్యార్థి రాష్ట్రస్థాయి సెపక్ తక్రా పోటీలకు ఎంపికై ప్రతిభ చాటాడు. నిజామాబాద్--కామారెడ్డి ఉమ్మడి జిల్లాల సెపక్ తక్రా ఎంపిక పోటీలను బుధవారం మాచారెడ్డి మండలం చుక్కాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఈ పోటీల్లో ఉమ్మడి జిల్లాల పరిధిలోని వివిధ పాఠశాలలకు చెందిన క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.

అండర్--14 బాలుర విభాగంలో కామారెడ్డి పట్టణంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి త్రిశాంత్ అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి సెపక్ తక్రా పోటీలకు ఎంపికయ్యాడు. క్రీడల్లో ప్రతిభతో పాటు క్రమశిక్షణ, పట్టుదలతో సాధన చేసిన త్రిశాంత్ రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వై. మాధవి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి త్రిశాంత్‌ను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, కామారెడ్డి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు కె. హిరాలాల్ మాట్లాడుతూ త్రిశాంత్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం సంతోషంగా ఉందని తెలిపారు. రాష్ట్రస్థాయి సెపక్ తక్రా పోటీలు త్వరలో నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు.

త్రిశాంత్ ఎంపిక పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ త్రిశాంత్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని ఆకాంక్షించారు.

# ఆత్మహత్యాయత్నాన్ని అడ్డుకున్న పోలీసులు



**మద్నూర్ సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి )** భార్యతో గొడవపడిన ఓ వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటానంటూ డయల్ 112కు ఫోన్ చేయగా, పోలీసులు సకాలంలో స్పందించి అతడిని కాపాడారు. భార్యతో గొడవపడిన ఓ వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటానంటూ డయల్ 112కు ఫోన్ చేయగా, పోలీసులు సకాలంలో స్పందించి అతడిని కాపాడారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను మద్నూర్ ఎస్సై మోహన్రెడ్డి తెలిపారు. డోంగ్లి మండలం మోఘా గ్రామానికి చెందిన ధన్నూరే హుల్లప్ప (35) భార్యతో గొడవపడిన అనంతరం తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటానంటూ డయల్ 112కు సమాచారం అందించాడు. విషయం తెలుసుకున్న మద్నూర్ పోలీస్ స్టేషన్లో విధుల్లో ఉన్న కానిస్టేబుళ్లు సీహెచ్. విఠల్, జి. శ్రావణ్ వెంటనే స్పందించి ఘటనా స్థలానికి చేరుకున్నారు. హుల్లప్పకు ధైర్యం చెప్పి, కౌన్సెలింగ్ నిర్వహించారు. పోలీసుల చొరవతో అతడు ఆత్మహత్యాయత్నాన్ని విరమించుకున్నట్లు ఎస్సై మోహన్రెడ్డి తెలిపారు. సకాలంలో స్పందించి ప్రాణాపాయం నుంచి కాపాడిన పోలీసులను స్థానికులు అభినందించారు.

## కేజీబీవీలో 'బేటీ బచావో--బేటీ పడావో' పోషకాహార అవగాహన సదస్సు

**సూర్యాపేట :** సూర్యాపేట జిల్లా ఆత్మకూర్(ఎస్) మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ ) నందు మహిళా, శిశు సంక్షేమ శాఖ పరిధిలోని మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో 'బేటీ బచావో--బేటీ పడావో' పథకంలో భాగంగా బుధవారం విద్యార్థినులకు పోషకాహారంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మహిళా సాధికారత కేంద్రం జిల్లా కో-ఆర్డినేటర్ చైతన్య మాట్లాడుతూ, కిశోర బాలికలు శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవడానికి పౌష్టికాహారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. బాలికల విద్య, సంరక్షణతో పాటు ఆరోగ్యానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని, బేటీ బచావో--బేటీ పడావో లక్ష్యాలను ప్రతి ఒక్కరూ అందిపుచ్చుకోవాలని సూచించారు. అనంతరం పోషణ అభియాన్ జిల్లా కో-ఆర్డినేటర్ కృష్ణ మాట్లాడుతూ, రక్తహీనత నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిత్య జీవితంలో స్థానికంగా లభించే ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, చిరుధాన్యాల ఆవశ్యకతను వివరించారు. సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా విద్యార్థినులు చదువుల్లోనూ, క్రీడల్లోనూ చురుగ్గా రాణించవచ్చని తెలిపారు. కార్యక్రమం అనంతరం విద్యార్థినులకు న్యూట్రిషనల్ కిట్ అందచేయడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేకాధికారిణి (ఎస్ ఓ ) సరస్వతి, మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ వినోద్, పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## శంకర్‌పల్లిలో ప్రారంభమైన వినోదాల ప్రదర్శన

**అమ్యూజ్‌మెంట్ పార్క్ అండ్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్**

**శంకర్‌పల్లి :-** శంకర్‌పల్లి పట్టణ పరిధిలోని హైదరాబాద్ రోడ్డులో సౌత్ ఇండియన్ అమ్యూజ్‌మెంట్ పార్క్ అండ్ ఎగ్జిబిషన్‌ను మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంకర్‌పల్లి పట్టణంలో తొలిసారిగా ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని, నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. నిర్వాహకుల వివరాల ప్రకారం ఎగ్జిబిషన్‌లో వివిధ రకాల రైడ్స్, వినోదాత్మక ఆటలు, ఫుడ్ కోర్ట్, షాపింగ్, వినోద కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ప్రవేశ రుసుము రూ.30గా నిర్ణయించారు. సోమవారం నుంచి శుక్రవారం వరకు సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 10:30 గంటల వరకు, వారాంతాల్లో సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు ఎగ్జిబిషన్ కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శ్వేతా పాండురంగారెడ్డి, ఎస్సై దేవేందర్, కౌన్సిలర్లు ఫైముదా బేగం, సమీ, గిరిజ చంద్రశేఖర్, వార్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తడి హిప్పర్గ పాఠశాలలో ఏకరూప దుస్తుల పంపిణీ.



**విద్యార్థులకు యూనిఫాంలు అందజేసిన బి యెల్ ఓ భీంరావు**

**మద్నూర్ , సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి)** మద్నూర్ మండలంలోని తడి హిప్పర్గ ఎంపీయుపీఎస్ పాఠశాలలో బుధవారం విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందజేస్తున్న కార్యక్రమంలో తడి హిప్పర్గ గ్రామ బి యెల్ ఓ. భీంరావు. వాగమరే.చేతుల మీదుగా విద్యార్థులకు యూనిఫాంలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఏకరూప దుస్తులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ బి యెల్ ఓ. భీంరావు వాగమరే.స్కూల్ టీచర్.తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ టెన్త్, ఇంటర్‌కు సెప్టెంబర్ 30 వరకు అవకాశం

**మహిళలు, గ్రామ సంఘ సభ్యులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**సి సి గంగారెడ్డి**

**కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లాలో ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ చదువుకోవాలనుకునే వారికి ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. ఓపెన్ స్కూల్ ద్వారా పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలు పొందేందుకు దరఖాస్తు గడువును సెప్టెంబర్ 30వ తేదీ వరకు పొడిగించినట్లు కామారెడ్డి సెర్ప్ గంగారెడ్డి తెలిపారు.

చదువు మధ్యలో ఆగిపోయిన వారు, వివిధ కారణాల వల్ల పాఠశాల విద్యను కొనసాగించలేకపోయిన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చన్నారు. ముఖ్యంగా గ్రామ సంఘాలకు చెందిన సభ్యులు, మహిళలు తమ విద్యను కొనసాగించేందుకు ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్‌లో ప్రవేశాలు పొందాలని సూచించారు.

విద్యార్హతలు పెంచుకోవడం ద్వారా భవిష్యత్తులో ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకునే అవకాశం ఉంటుందని గంగారెడ్డి పేర్కొన్నారు. గ్రామాల్లో చదువు కొనసాగించాలనుకునే మహిళలు, యువతీ యువకులు ఈ విషయాన్ని గమనించి గడువు ముగిసేలోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

సెప్టెంబర్ 30 వరకు గడువు ఉండటంతో అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గ్రామ సంఘాల సభ్యులు తమ పరిధిలోని వారికి సమాచారం అందించి, ఆసక్తి ఉన్నవారిని ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో చేరేలా ప్రోత్సహించాలని సూచించారు

# దోమల ఇస్ప్రే చేయించిన సర్పంచ్. తడి హిప్పర్గ గ్రామ సర్పంచ్ అశ్విని సుదర్శన్ కంకర్నె.




**మద్నూర్.సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం తడి హిప్పర్గ గ్రామంలో బుధవారం సర్పంచ్ అశ్విని సుదర్శన్ కంకర్నె ఆధ్వర్యంలో పలు వార్డులలో దోమల ఇస్ప్రే కొట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో ముమ్మర పారిశుద్ధ్య పనులు చేపడుతున్నామని, పరిసరాలను మాతో పాటు, గ్రామ ప్రజల భాగస్వామ్యంతోనే పారిశుద్ధ్యం వైపు అడుగులు వేస్తున్నామని, రోడ్లన్నీ పరిశుభ్రంగా ఉండాలి అంటే ప్రజల యొక్క భాగస్వామ్యం ముఖ్యమని, ప్రజలందరూ సహకరించి పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. వర్షాకాలం రీత్యా పరిసరాలు పరిశుభ్రంగా లేకపోతే అంటువ్యాధులు సోకే ప్రమాదం ఉంది కాబట్టి, పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా దోమల బారి నుండి మనం రక్షించుకోవాలంటే మన ఇంటి చుట్టూ పరిసరాలను, పరిశుభ్రంగా చూసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బోర్‌వెల్ మోటార్ వైర్ల చోరీకి యత్నం భగ్నం

**ముగ్గురితో పాటు 16 ఏళ్ల బాలుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**షాబాద్ :-** షాబాద్ మండలం సంకేపల్లిగూడ గ్రామ శివారులో బోర్‌వెల్ మోటార్ వైర్లను కోసి చోరీ చేసేందుకు యత్నిస్తున్న ముగ్గురు వ్యక్తులతో పాటు 16 ఏళ్ల బాలుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. బుధవారం తెల్లవారుజామున సుమారు 2 గంటల సమయంలో చోరీకి యత్నిస్తున్నట్లు సమాచారం అందడంతో పెట్రోలింగ్ సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని నిందితులను పట్టుకున్నారు. పట్టుబడిన వారిని రామావత్ కిషన్, ఎస్లావత్ నరేష్, తేజావత్ చరణ్‌తో పాటు 16 ఏళ్ల బాలుడిగా గుర్తించారు. అనంతరం వారిని షాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు. చట్టపరమైన ప్రక్రియ అనంతరం కోర్టులో హాజరుపరచగా రిమాండ్‌కు తరలించినట్లు షాబాద్ పోలీసులు తెలిపారు.

# ఎస్ఐఆర్ హియరింగ్‌ను పరిశీలించిన తహసీల్దార్ రేణుక చౌహాన్



**గాంధారి, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి )** గాంధారి మండలంలోని మాతుసంగం గ్రామంలో బుధవారం నిర్వహించిన ఎస్ఐఆర్ హియరింగ్ కార్యక్రమాన్ని తహసీల్దార్ రేణుక చౌహాన్ పర్యవేక్షించారు. 39, 40 పోలింగ్ బూత్‌లకు సంబంధించిన ఓటర్ల అంశాలపై విచారణ చేపట్టి, ప్రజల నుంచి అవసరమైన వివరాలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వందన--బల్వంత్‌రావు, ఉపసర్పంచ్ బుచ్చిస్వామి, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, మాజీ ఉపసర్పంచ్ సంగ్రావు, సంబంధిత బీఎల్‌వోలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# దోమల ఇస్ప్రే చేయించిన సర్పంచ్. లింబూర్ గ్రామ సర్పంచ్ సుజాత శివ రెడ్డి




**డోంగ్లీ సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా డోంగ్లి మండలం లింబూర్ గ్రామంలో బుధవారం సర్పంచ్ సుజాత శివ రెడ్డి ఆధ్వర్యంలో పలు వార్డులలో దోమల ఇస్ప్రే కొట్టడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో ముమ్మర పారిశుద్ధ్య పనులు చేపడుతున్నామని, పరిసరాలను మాతో పాటు, గ్రామ ప్రజల భాగస్వామ్యంతోనే పారిశుద్ధ్యం వైపు అడుగులు వేస్తున్నామని, రోడ్లన్నీ పరిశుభ్రంగా ఉండాలి అంటే ప్రజల యొక్క భాగస్వామ్యం ముఖ్యమని, ప్రజలందరూ సహకరించి పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. వర్షాకాలం రీత్యా పరిసరాలు పరిశుభ్రంగా లేకపోతే అంటువ్యాధులు సోకే ప్రమాదం ఉంది కాబట్టి, పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా దోమల బారి నుండి మనం రక్షించుకోవాలంటే మన ఇంటి చుట్టూ పరిసరాలను, పరిశుభ్రంగా చూసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏవో తీరుపై కిసాన్ సంఘ్ ఆగ్రహం చర్యలు తీసుకోవాలని డిమాండ్





గాంధారి మండల వ్యవసాయ శాఖ అధికారి రాజలింగంపై చర్యలు తీసుకోవాలని భారతీయ కిసాన్ సంఘ్ నాయకులు డిమాండ్ చేశారు.గాంధారి మండలం లోని నర్సాపూర్ గ్రామానికి చెందిన రైతు సోమరిపేట రవి పట్ల ఏవో దురుసుగా, అసభ్యకరంగా ప్రవర్తించి దూషించారని వారు ఆరోపించారు. రైతు సమస్యలను పరిష్కరించాల్సిన అధికారి అన్నదాత పట్ల ఈ విధంగా వ్యవహరించడం సరికాదని పేర్కొన్నారు.ఈ ఘటనపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గాంధారి పోలీస్‌స్టేషన్‌లో బాధితుడి తరఫున ఫిర్యాదు చేశారు. అనంతరం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మోహన్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చట్టపరమైన, శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ఏవో రాజలింగంపై విచారణ జరిపి ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని బీకేఎస్ నాయకులు శంకర్ రావు డిమాండ్ చేశారు. అధికారులు చర్యలు తీసుకోకపోతే జిల్లా వ్యాప్తంగా ధర్నాలు, ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీకేఎస్ నాయకులు, నర్సాపూర్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని అన్నారు బుధవారం ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఆదేశాల మేరకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.మొత్తం 13 చెక్కుల పంపిణీ లో అన్నారం గ్రామానికి 6, గొడుగు మర్రి తండా 01, మద్దికుంట 02, స్కూల్ తండా 01,2బట్టు తండా 01, రెడ్డిపేట్ 02, పంపిణీ చేసినట్లు మండల తాసిల్దార్ ఉమలత, రెవెన్యూ ఇన్స్పెక్టర్ నరేష్, జిపిఓ, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.




# శ్రీహరి కొడుకు మేఘాంశ్ 'ఆస్మాన్' టీజర్ వచ్చేసింది.!

టాలీవుడ్ దివంగత నటుడు శ్రీహరి తనయుడిగా సినీరంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవడానికి శ్రమిస్తున్న యువ నటుడు మేఘాంశ్ శ్రీహరి తాజాగా మరో కొత్త చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ విడుదల చేసిన 'ఆస్మాన్' సినిమా టీజర్ ప్రస్తుతం సినీ వర్గాల్లో, సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. విభిన్నమైన కాన్సెప్ట్‌తో వస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో అంచనాలు అంతకంతకూ పెరుగుతున్నాయి. శ్రీ క్లీంకార సెల్యూలాయిడ్ పతాకంపై శ్రీమతి కొండారు శ్రీనివాసరావు సమర్పణలో కొండారు వెంకటేష్, శ్రీకాంత్ మన్నెం సంయుక్తంగా ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. రామ్ నందన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ మరియు మోషన్ పోస్టర్లు ఇప్పటికే మంచి బజ్ సృష్టించగా, తాజాగా హీరో మేఘాంశ్ శ్రీహరి జన్మదినం సందర్భంగా విడుదలైన టీజర్ సినిమా స్థాయిని మరింత పెంచేలా ఉంది. టీజర్ ఆద్యంతం ఉత్కంఠభరితంగా, ఒక మిస్టరీ థ్రిల్లర్‌లా సాగింది. ముఖ్యంగా టీజర్‌లో వినిపించిన డైలాగ్స్ సినిమాపై ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. "మీరు ఇప్పుడు గొంగలి పురుగు దశలో ఉన్నారు.. అది దాటి సీతాకోక చిలుక దశలోకి మారాలి.. దానికి మార్గం నేనే.. మీరందరూ కూడా కనిపించే చీకట్లో ఉన్నారు.. అదే నిజం" అంటూ హీరో చెప్పిన వాయిస్ ఓవర్ మరియు డైలాగ్స్ సినిమాలోని డెప్త్‌ను తెలియజేస్తున్నాయి. కేవలం డైలాగ్స్ మాత్రమే కాకుండా, టీజర్‌లోని విజువల్స్, యాక్షన్ సీక్వెన్స్, అలాగే ఎమోషనల్ లేయర్స్ ప్రేక్షకులను కట్టిపడేసేలా డిజైన్ చేశారు. అన్ని వర్గాల ఆడియన్స్‌ను ఆకట్టుకునేలా ఉన్న ఈ గ్లింప్స్‌లో మేఘాంశ్ శ్రీహరి సరికొత్త మేకోవర్‌లో కనిపించి అందరినీ ఆశ్చర్యపరిచారు. సాంకేతిక నిపుణుల పనితీరు కూడా ఈ సినిమాకు ప్రధాన బలంగా మారనుంది. ప్రశాంత్ ఆర్ విహారి అందిస్తున్న నేపథ్య సంగీతం, షోయబ్ సినిమాటోగ్రఫీ టీజర్‌కే హైలైట్‌గా నిలిచాయి. పూర్తి స్థాయి యాక్షన్ మరియు ఎమోషనల్ హంగులతో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ మరియు అరబిక్ భాషల్లోనూ పాన్–ఇండియా స్థాయిలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రంలో మేఘాంశ్ శ్రీహరి సరసన రాయంచ నటిస్తుండగా.. రవివర్మ, కమల్, కేశవ్ దీపక్, నిఖిల్, రాజశేఖర్, పద్మిని, ప్రేరణ గ్యాంగ్, సంతోష్, రమణ, కుమార్, మరియు ప్రముఖ నటుడు సత్యరాజ్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి శ్రీ క్లీంకార సెల్యూలాయిడ్ బ్యానర్ వ్యవహరిస్తుండగా, శ్రీమతి కొండారు శ్రీనివాసరావు సమర్పిస్తున్నారు. కొండారు వెంకటేష్, మన్నెం శ్రీకాంత్ నిర్మాతలుగా వ్యవహరిస్తుండగా, రామ్‌నందన్ దర్శకత్వం వహిస్తున్నారు. షోయబ్ కెమెరా బాధ్యతలు నిర్వర్తించగా, మణికంఠ ఆర్ట్ డైరెక్టర్‌గా, స్వప్న కొండారు సీఈవోగా సేవలందిస్తున్నారు. నరేష్ ఎడిటర్‌గా, ప్రశాంత్ ఆర్ విహారి సంగీత దర్శకుడిగా పనిచేస్తుండగా, ధని ఏలె పోస్టర్ డిజైనర్‌గా వ్యవహరించారు. పీఆర్వో బాధ్యతలను నాయుడు -- ఫణి చూసుకుంటున్నారు.

## 'ఎల్లమ్మ' సినిమాలో హీరోయిన్‌గా 'రోమాంచకం' బ్యూటీ?

టాలీవుడ్‌లో మోస్ట్ అవేటెడ్ ప్రాజెక్ట్‌లలో ఒకటైన 'ఎల్లమ్మ' సినిమాకు సంబంధించి ఓ క్రేజీ అప్‌డేట్ బయటకు వచ్చింది. టాలెంటెడ్ డైరెక్టర్ వేణు ఎల్దండి దర్శకత్వంలో, రాక్ స్టార్ దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ భారీ చిత్రంలో హీరోయిన్‌గా యువ నటి అనంతిక సనిల్‌కుమార్ నటించబోతున్నట్లు సమాచారం. ఈ విషయాన్ని చిత్ర యూనిట్ త్వరలోనే అధికారికంగా ప్రకటించబోతున్నట్లు సమాచారం. 'బలగం' వంటి ఎమోషనల్ అండ్ సక్సెస్ ఫుల్ సినిమా తర్వాత వేణు ఎల్దండి తెరకెక్కిస్తున్న ఈ ప్రాజెక్ట్పై ప్రేక్షకుల్లో ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాలో నాయిక పాత్రకు తగినట్టుగా అనంతిక సనిల్‌కుమార్‌ను ఎంపిక చేసినట్లు సమాచారం. నటనకు ఆస్కారం ఉన్న ఈ పాత్రలో ఆమె తన పెర్ఫార్మెన్స్‌తో ప్రేక్షకులను మెప్పించనుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ప్రస్తుతం షూటింగ్ వేగంగా జరుపుకుంటున్న ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని ఆసక్తికరమైన అప్‌డేట్‌లను త్వరలోనే మేకర్స్ అధికారికంగా ప్రకటించనున్నారు.



## వరుస విజయాలతో బాక్సాఫీస్ క్వీన్‌గా మమిత బైజు.. ఏడాదిలోపే రూ.1000 కోట్ల క్లబ్‌లో చేరి సంచలనం!



మలయాళ చిత్ర పరిశ్రమ నుంచి వచ్చి అతి తక్కువ కాలంలోనే టాలీవుడ్, కోలీవుడ్ అనే తేడా లేకుండా సౌత్ ఇండియా అంతటా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటీమణులలో మమిత బైజు ఒకరు. గడిచిన ఏడాది కాలంలో ఆమె నటించిన చిత్రాలు బాక్సాఫీస్ వద్ద వరుస విజయాలను నమోదు చేయడమే కాకుండా, ఏకంగా రూ. 1000 కోట్ల కలెక్షన్ల మార్క్‌ను దాటడం విశేషం. కేవలం సహజమైన నటనతోనే కాకుండా తనదైన ప్రత్యేక శైలితో యూత్‌ను విపరీతంగా ఆకట్టుకుంటున్న ఈ యంగ్ హీరోయిన్, ప్రస్తుతం సౌత్ సినిమా పరిశ్రమలో మోస్ట్ వాంటెడ్ నటిగా దూసుకుపోతున్నారు.కొత్త సినిమాలు చూడండి కేరళలోని కొట్టాయంకు చెందిన మమిత బైజు 2016లో విడుదలైన 'పావడ' చిత్రంతో చైల్డ్ ఆర్టిస్ట్‌గా ఇండస్ట్రీకి పరిచయమయ్యారు. ఆ తర్వాత పలు చిత్రాల్లో కీలక పాత్రలు పోషించినప్పటికీ, 'ప్రేమలు' సినిమా ఆమె కెరీర్‌ను పూర్తిగా మలుపు తిప్పింది. ఆ చిత్రంలోని 'రీను' పాత్రతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో కూడా ఆమె బలమైన స్థానం సంపాదించుకున్నారు. ఆ తర్వాత ఆమె నటించిన ప్రతి సినిమా బాక్సాఫీస్ వద్ద అఖండ విజయాన్ని సొంతం చేసుకోవడం గమనార్హం. ఇక గత ఏడాది కాలంలో మమిత బైజు నటించిన సినిమాల బాక్సాఫీస్ సునామీ చూస్తే ఎవరికైనా ఆశ్చర్యం కలగక మానదు. విజయ్ సరసన నటించిన సినిమా ఏకంగా రూ. 300 కోట్లకు పైగా వసూలు చేయగా, ప్రదీప్ రంగనాథన్‌తో చేసిన చిత్రం రూ. 100 కోట్లు రాబట్టింది. అలాగే సూర్య నటిస్తున్న 'విశ్వనాథ్ అండ్ సన్స్' చిత్రం రూ. 260 కోట్లు, ధనుష్‌తో కలిసి నటించిన 'కర' సినిమా రూ. 55 కోట్లు సాధించాయి. మరోవైపు థియేటర్లలో దూసుకుపోతున్న 'బెత్లహోమ్ కుటుంబ యూనిట్' ఇప్పటికే రూ. 310 కోట్లకు పైగా వసూళ్లతో బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టిస్తోంది. ఇలా కేవలం 12 నెలల వ్యవధిలోనే ఆమె నటించిన చిత్రాలు సుమారు రూ. 1000 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి ట్రేడ్ వర్గాలను సైతం ఆశ్చర్యపరిచాయి. ఏ పాత్రలోనైనా పరకాయ ప్రవేశం చేసి, ఎంతో ఆత్మవిశ్వాసంతో నటించడంలో మమిత బైజు దిట్ట. ఏ పాత్రను ఎంచుకున్నా దానికి పూర్తి న్యాయం చేయడం ఆమె ప్రత్యేకత. అందుకే రోజురోజుకూ ఆమెకు ఫ్యాన్ ఫాలోవర్స్ భారీగా పెరిగిపోతున్నారు. వరుస విజయాలతో దూసుకుపోతున్న మమిత బైజు రాబోయే రోజుల్లో మరిన్ని అద్భుతమైన ప్రాజెక్ట్‌లతో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నారు.

## విజయ్ సేతుపతి 'బత్తా' టీజర్ విడుదల.. వింటేజ్ లుక్‌లో అదరగొట్టిన మక్కల్

కోలీవుడ్ స్టార్ హీరో మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి నటిస్తున్న తాజా చిత్రం 'బత్తా' తాజాగా ఈ సినిమాకు సంబంధించిన టీజర్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. 'నడువుల కొంచెం పక్కతా కానుమ్మ?', 'సీతకాతి' వంటి విభిన్న చిత్రాల తర్వాత విజయ్ సేతుపతి, దర్శకుడు బాలాజీ తరుణీధరన్ కాంబినేషన్‌లో వస్తున్న మూడో సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి.వీశీజఱవం పూర్తిగా 1960ల నాటి వింటేజ్ బ్యాక్‌డ్రాప్‌లో పీరియాడికల్ యాక్షన్ మరియు ఎమోషనల్ డ్రామాగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంలో విజయ్ సేతుపతి సరసన 'జై భీమ్' ఫేమ్ లిజో మోల్ జోస్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఇక ఈ సినిమాకు సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ సాయి అభ్యంకర్ సంగీతం అందిస్తుండగా, ఇటీవల విడుదలైన 'మగలే' అనే తండ్రీకూతుళ్ల భావోద్వేగ పాట ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ప్రముఖ దర్శకుడు అట్లీ ఈ చిత్రాన్ని ప్రెజెంట్ చేస్తుండటం విశేషం. విజయ్ సేతుపతి వింటేజ్ లుక్‌లో బీడీ కాలుస్తూ చాలా డిఫరెంట్ స్టైల్‌లో కనిపిస్తున్న ఈ సినిమా టీజర్ సినిమాపై క్యూరియాసిటీని పెంచేసింది. ఈ సినిమా విడుదల తేదీని త్వరలోనే మేకర్స్ ప్రకటించనున్నారు.




# హనుమాన్ అంశ్ తెలుగు వర్షన్ వాయిదా.. అసలు కారణమిదే

బాలీవుడ్‌లో సూపర్ హిట్‌గా నిలిచిన మూవీ హనుమాన్ అంశ్. ఈ మూవీ అక్కడ హిట్ కావడంతో తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఈ సినిమా విడుదల హక్కులను డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ తీసుకున్నారు. అంతేకాకుండా ఈనెల 15న తెలుగు టీజర్ రిలీజ్ చేస్తామని ప్రకటించారు. కానీ అలాంటిదేం జరగలేదు. దీంతో సినీ ప్రియుల్లో ఈ మూవీ రిలీజ్‌పై సందిగ్ధత నెలకొంది. తాజాగా ఈ మూవీకి సంబంధించిన అప్‌డేట్ వచ్చింది. తెలుగు రిలీజ్ ఈ నెల 18న కావడం లేదని ప్రముఖ ఓవర్‌సీస్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ప్రత్యంగిరా సినిమాస్ ప్రకటించింది. అందుకు గల కారణాన్ని సైతం వెల్లడించింది. తెలుగు వర్షన్ డబ్బింగ్ పనులు పూర్తి కాలేదని తెలిపింది. అందువల్లే హనుమాన్ అంశ్ వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. త్వరలోనే కొత్త రిలీజ్ తేదీని ప్రకటిస్తామని పేర్కొంది. కాగా.. త్రివిక్రమ్ తెలుగులో ఈ చిత్రాన్ని రిలీజ్ చేయనున్నట్లు తెలుస్తోంది. ?అయితే ఆయన ఈ డీల్ నుంచి తప్పుకోవడం వల్లే విడుదల ఆగిపోయిందని వార్తలొచ్చాయి. కానీ తాజాగా డబ్బింగ్ పనుల వల్లే రిలీజ్ కావడం లేదని ప్రకటించారు. దీంతో తెలుగు రిలీజ్‌పై ఉన్న సస్పెన్స్‌కు తెరపడింది. ఈ చిత్రానికి విశాల్ చతుర్వేది దర్శకత్వం వహించారు. ఈ మూవీ బాలీవుడ్‌లో రూ.200 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది.





Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967